విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

వికాస్ రైనోబో స్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక సత్యనారాయణపురంలోని వికాస్ రైన్ బో స్కూల్‌లో సోమవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రైన్ బో పాఠశాల ఆవరణలో క్రిస్మస్ అలంకరణలతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ, నృత్య ప్రదర్శనలు చేస్తూ అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టి రామచంద్రశేఖర్, ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ, ఇంచార్జ్ వాణి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణయాదవ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సంఘం 2026 క్యాలండర్‌ను రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం మంగళగిరిలో టిడిపి రాష్ట్ర కార్యాయంలో ఆవిష్కరించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు ప్రల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా తమ సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గొరిపర్తి సుబ్బారావు, టిడిపి నాయకులు జోగా బాలకృష్ణ, సంఘం నాయకులు గొరిపర్తి సతీష్‌కుమార్, బాబు, అంగడాల వీర్రాజు, పుట్టి వెంకటేశ్వరావు, తలకొండ సత్యనారాయణ, పల్లపోతు శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలతో యువత జీవితం నాశనం : సిఐ హనీష్

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక నలంద్ర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 2టౌన్ సిఐ హనీష్ అవగహన సదస్సు నిర్వహించారు. సోమవారం నలంద్ర పాఠశాలలో శక్తి టీమ్ సభ్యులతో కలసి బాలలపై జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సైబర్ మోసాలపై, బాల్య వివాహాలు, డిజిటల్ అరెస్టులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్‌కు సూర్యప్రకాష్

విశాలాంధ్ర-కృత్తివెన్ను : మండలానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సీనియర్ ఉపాధ్యాయుడు కొప్పినేడి సూర్యప్రకాష్‌ను యుటీఎఫ్ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం బంటుమిల్లి మండలంలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. రాష్ట్ర కౌన్సిల్‌కు ఎన్నికైన సూర్యప్రకాశ్‌ను పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాదు అభినందించారు. తీరప్రాంత మండలానికి చెందిన ఉపాధ్యాయుడు సంఘం రాష్ట్ర కౌన్సిల్‌గా ఎన్నికవ్వడంపై స్థానిక ఉపాధ్యాయలు బొర్రా వీరాస్వామి, సైకం ఆదినారాయణ, ఉండి పురుషోత్తం, చందు రంగనాయకులు, సానా రామకృష్ణ, గూరవల్లి చంద్రమోహనరావు తదితరులు అభినందించారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో గురుమూర్తి

విశాలాంధ్ర- మోపిదేవి : కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని సోమవారం రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ , మరియు నూతనంగా నియమితులైన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి స్వామి నాగ పుట్టలో పాలు పోసి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గురుకుల పాఠశాల సెక్రటరీ పి. మాధవి లత మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధుపవన్ కుమార్ శర్మ, సతీష్ శర్మ, మణిదీప్ ఫణి కుమార్ శర్మ ఆలే సూపరెంటెంట్ అచ్యుత మధుసూదన్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, కొల్లూరు వెంకటేశ్వరరావు, బండి రాఘవ, రావి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర, మచిలీపట్నం : వికసిత్ భారత్ గ్యారెంటీ పేరుతో పేదల పొట్ట కొట్టే మరణశాసనాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ సోమవారం మచిలీపట్నం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక చేమ్మన్నగిరిపేటలోని గాంధీ బొమ్మ శివాలయం వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ. గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావం నేడు కేంద్ర లోని మోడీ ప్రభుత్వం మార్చాలని చూడడాన్ని ఆయన తప్పు పట్టారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకడం చాలా దారుణమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెళ్లకుండా ఆనాడు యూపీఏ ప్రభుత్వం ఒక పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని ఆయన చెప్పారు. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. అగ్రిగోల్డ్, ఏజెంట్స్, వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే. గగన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లోని ప్రజలకు ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని, పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే తప్ప ,ఉపాధి కార్డులను హేతుబద్దీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు కొదాలి శర్మ మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇ జి ఏ 2005 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వ రద్దు చేయాలన్న కుట్రను మనం తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పథకాన్ని ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నూతన విధానం వల్ల మన రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని ఆయన అన్నారు. సిపిఎం నగర కార్యదర్శి బుర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు ఈ విషయమై మోడీ ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని ఆయన అన్నారు. సీపీఐ (ఎంఎల్) నాయకులు బి.వెంకటరావు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వల్ల ఇప్పటికే ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ కార్పొరేట్లకు ఇచ్చి దేశాన్ని దివాలా దిశగా తీసుకువెళ్తున్నారని, ఎంజిఎన్ఆర్ఇ జి ఏ 2005 చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని అయిన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకురాలు దేవభక్తుని నిర్మల, నాయకులు తాటిపర్తి రామకృష్ణ, తురక లక్ష్మణ రావు, మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, ఓడుగు లక్ష్మీ దుర్గ, అనగాని లక్ష్మి, షేక్ జాన్ బి సి హెచ్ జయరావు, టీ.చంద్రపాల్, చీకటి రాజేష్, పామర్తి. నాగయ్య, ఎస్.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కెడిసీసీ ఉద్యోగులకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : ఉమ్మడి కృష్ణ కెడిసీసీ ఉద్యోగుల పోరాటానికి ఏఐటీయూసీ కృష్ణాజిల్లా కమిటీ మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వారి డిమాండ్లపై ఉభయ కృష్ణా జిల్లాల ఉద్యోగులు మచిలీపట్నంలో కృష్ణా కోఆపరేటివ్ బ్యాంకు వద్ద నిర్వహించిన ధర్నాలో ఏఐటీయూసీ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కృష్ణాజిల్లా కన్వీనర్ లింగం ఫిలిప్ మాట్లాడుతూ జీఓ 36ను వెంటనే అమలుచేసి మా ఉద్యోగులకు ప్రొసిడింగ్స్ ఇచ్చి ఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు వేతన సవరణ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2019-24 తాలూకా పెండింగ్‌లతో వేతనసవరణలు చేయాలని అప్పటి వరకు మధ్యతరహా వృత్తి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యుటీ సీలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని, గ్రాడ్యుటీ చట్టాన్ని అమలుచేసి చట్ట ప్రకారం గ్రాడ్యుటీ చెల్లింపులు చేయాలని కోరారు. సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయసు అమలుపరచుకోవచ్చని చట్టంలో ఉందన్నారు. జీఓ 36లో ప్రభుత్వం అనుమతించిన ఉద్యోగులకీ ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయసు అమలు చేయాలని కోరారు. ఉద్యోగి సర్వీస్‌లో మరణిస్తే ఆ కుటుంబం ఆదాయం లేకుండా పోతుందన్న ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి ఆ కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి మచిలీపట్నం నియోజకవర్గం నాయకులు ఒంటిపులి లక్ష్మణరావు, సిఐటీయు నాయకులు బూర సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లినేని రఘురాం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు సిహెచ్ రవికుమార్, జిల్లా అధ్యక్షులు తోట కృష్ణారావు, కృష్ణాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వైవివి రామ్మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి శర్మ, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, ఏలూరు జిల్లా సెక్రటరీ శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు జి.ఎన్‌వి. రామారావు, ఎల్‌వి చక్రవర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టిపిఎస్ హనుమంతరావు మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యార్లగడ్డను కలిసిన సీఐ

విశాలాంధ్ర-గన్నవరం : హనుమాన్ జంక్షన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన లోధన రమేష్ ఆదివారం రాత్రి ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డకు సీఐ పూల మొక్కను బహుకరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, హనుమాన్ జంక్షన్ సర్కిల్ పరిధిలో ప్రజల సుఖశాంతులతో జీవించేందుకు కృషి చేయాలని యార్లగడ్డ సూచించారు. కోడిపందాలు, పేకాట వంటి జూదాలను నియంత్రించాలని జూదాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఉత్తమ ప్రదర్శనగా 'లెట్ మి లివ్'

విశాలాంధ్ర-పమిడిముక్కల: జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో తాను ప్రదర్శించిన లెట్ మీ లివ్ ప్రదర్శన ఉత్తమ ప్రదర్శనగా ఎంపికై, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హనుమంతపురంలో జడ్పి పాఠశాల లో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం శ్యామ్ కుమార్ తెలిపారు. ఇటీవల మండల స్థాయిలో సదరు ప్రదర్శన ఉత్తమ ప్రదర్శనగా ఎంపికై జిల్లాస్థాయికి వెళ్లిందని జిల్లాలో తమ ప్రదర్శన ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం సమాజంలో దివ్యాంగుల బాలికలకు లైంగిక వేధింపులు నుండి రక్షణ పొందటమే ప్రదర్శన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్యామ్ కుమారుని అభినందించారు.

తాడంకిలో ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర -పమిడిముక్కల: విద్యార్థులు గణితములో విశ్లేషాత్మక ఆలోచనలతో మరియు పరిశోధనలతో ముందుకు వెళ్లాలని ప్రధానోపాధ్యాయులు వైయస్ యన్ ప్రసాద్ అన్నారు. సోమవారం తాడంకి ఉన్నత పాఠశాలలో గణిత మేధావి శ్రీ రామానుజన్ 138వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఏ బ్రహ్మయ్య కే రాజేశ్వరి కె రామ రత్నకుమారి పాల్గొన్నారు.

ఐదేళ్ల బాలికపై అత్యాచారం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పోలీస్‌స్టేషన్ పరిధిలో మొవ్వ మండలం పెదసనగల్లు గ్రామంలో ఐదేళ్ల బాలికను అదే గ్రామానికి చెందిన సుమారు 13 సంవత్సరాల బాలుడు శనివారం సాయంత్రం కేక్ ఇస్తానని మాయమాటలు చెప్పిపాపని ఇంట్లోకి తీసుకెళ్లి బలవంతంగా లైంగిక అత్యాచారం చేసినట్లు, సోమవారం ఉదయం పాపనొప్పిగా ఉందని ఏడుస్తూ ఉండటం గమనించిన తల్లిదండ్రులు, కూచిపూడి సిలికాన్ ఆంధ్ర సంజీవిని హాస్పిటల్‌కు తీసుకెళ్లి చూపించగా, చికిత్స చేసిన వైద్యునికి అనుమానం వచ్చి కూచిపూడి పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా కూచిపూఇ ఎస్సై పి శిరీష కేసు నమోదు చేయగా పామర్రు సీఐ శుభాకర్ దర్యాప్తు ప్రారంభించారు పోస్కో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటూ, బాధితురాలి సంరక్షణకు అవసర కార్యక్రమాలు చేపట్టినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పామర్రు సీఐ వి శుభాకర్ తెలిపారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక శ్రీ విజయ అకాడమీలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాథమెటిక్స్ ల్యాబ్ ను కృష్ణాజిల్లా లయన్స్ గవర్నర్ లయన్ వి.వి.పి.ఎస్ ఆంజనేయులు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు మాట్లాడుతూ గణితం మానవ జీవితంలో ఒక భాగం అన్నారు. విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించి గణిత శాస్త్రంలో విద్యార్థులను నిష్ణాతులను చేయడానికి ఈ ల్యాబ్ తోడ్పడుతుందని అన్నారు. కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఉపసర్పంచ్ మమ్మనేని నాని, లయన్స్ క్లబ్ సభ్యులు పాఠశాల ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

పొలంబడితో నాణ్యమైన ఆహారోత్పత్తులు

విశాలాంధ్ర-పెడన : పొలంబడి కార్యక్రమంతో రైతులు పురుగుమందులు అవశేషాలు లేని నాణ్యమైన ఆహారోత్పత్తులు సాధించవచ్చు అని పెడన మండల వ్యవసాయ శాఖ అధికారిణి సజ్జా.జెన్నీ తెలిపారు. ఈ మేరకు మండలంలోని నందమూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు ఫ్రీ ఎవల్యూయేషన్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినముపంట రకాలు, విత్తన శుద్ధి ప్రాముఖ్యత, కలుపు మందులు పిచికారి, గురించి వివరించారు. మినుము పంట విత్తిన వెంటనే ఫెండి మిదలిన్ మందు ఒకటి నుండి వన్ పాయింట్ 5 లీటర్స్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. 20 నుండి 25 రోజులు తర్వాత గడ్డి జాతి కలుపు ఉన్నట్లయితే విఫ్ సూపర్ 250 ఎం.ఎల్ లేదాటర్గ సూపర్ 400 ఎమ్ ఎల్ అజిల్ 250ఎమ్.ఎల్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కీర్తి, సుభాష్, మీనాక్షి రైతులు పాల్గొన్నారు.

గణితమేశ్వాసగా జీవించిన శ్రీనివాస రామానుజన్

విశాలాంధ్ర-కూచిపూడి : గణితంలో ఆద్యులైనశ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు రాణించాలనిశ్రీసిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్.హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు అమిరెడ్డి అను పల్లవి భువనేశ్వరి పేర్కొన్నారు. గణిత మేధావి రామానుజ శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం కూచిపూడి ఉన్నతపాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవితంలోని పలు ముఖ్య ఘట్టాలను సంక్షిప్తంగా వివరించి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వినుకొండ కనకదుర్గ, లంకపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పీఎంశ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నిమ్మగడ్డఉమాశ్రీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిడుమోలు, చినముత్తేవి, పెడసనగల్లు తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

అండర్ గ్రాడ్యుయేట్ సెమిస్టర్ ఫలితాలు

విశాలాంధ్ర -మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన అండర్ గ్రాడ్యుయేట్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కూన రాంజీ సోమవారం విడుదల చేశారు. వీసీ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్షల నిర్వహణ పారదర్శకంగా, సక్రమంగా జరిగిందని ఆయన తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ యూజీ సెమిస్టర్ మొత్తం ఉత్తీర్ణత శాతం 51.85% ఉత్తీర్ణత సాధించారని, అలాగే యూజీ 5 సెమిస్టర్ మొత్తం 66.31 శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా ఆయన చెప్పారు. ఈ ఫలితాలు కృష్ణా విశ్వవిద్యాలయం అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ ఫలితాలపై పునర్మూల్యాంకనం (రీవాల్యుయేషన్) కోరుకునే విద్యార్థులు నోటిఫికేషన్లో పేర్కొన్న విధంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. రీవ్యాల్యుయేషన్ దరఖాస్తు వచ్చే నెల 7వ తేదీ చివర తేదీ అని లోపు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఉష, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కటకం

విశాలాంధ్ర-పెడన : 15 ఆర్థిక సంఘం నిధులు,2023-24 సెకండ్ ఇన్స్టాల్మెంట్ తో పట్టణంలోని 7 వ వార్డులోని ఎండి ఖలీల్ ఇంటి వద్ద నుంచి పిచ్చుక మిదున ఇంటి వద్ద వరకు అంచనా విలువ సుమారు రూ.10 లక్షలతో కొత్తగా ఏర్పాటు చేయుచున్న సిమెంట్ రోడ్డు పనులను సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ సోమవారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు, కాంట్రాక్టర్ఏ ఆర్ మెహర్ బాబా పాల్గొన్నారు

బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర-పెదపారుపూడి : బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదని ఐసిడిఎస్ ప్రాజెక్టు మండల సూపర్వైజర్ జి అరుణ కుమారి సోమవారం అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పై విషయమై విద్యార్థులతో బాల్య వివాహల గురించి, పౌష్టికాహార లోపం లేకుండా చూసుకునే విషయం గురించి, పిల్లల భవిష్యత్తు ప్రణాళికలపై సూపర్వైజర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

హిరణ్ కుటుంబానికి ఎమ్మెల్యే వర్ల పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామానికి చెందిన పాలడుగు హిరణ్ కుమార్ (51) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వెంట్రప్రగడ హిరణ్ గృహంలో హిరణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ (డిసి) మాజీ చైర్మన్, దోసపాడు సాగునీటి సంఘం ప్రస్తుత అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు (స్వామి) ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, టిడిపి ఎస్ సి విభాగం మండల శాఖ అధ్యక్షుడు పాగోలు కాటన్ రాజు, వెంట్రప్రగడ పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య చౌదరి, నాయకులు పొనుగోటి సత్యనారాయణ, గొరిపర్తి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌కు ఫ్యాన్ల వితరణ

విశాలాంధ్ర, మచిలీపట్నం : మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైని హైస్కూల్ మెయిన్ క్యాంపస్ బాయ్స్ హాస్టల్ లో చిరంజీవులు చంద్రజ్ చౌదరి,శ్రీరాజ్ చౌదరి జన్మదినాల సందర్భంగా, వారి తల్లిదండ్రులు కన్నెగంటి అనిల్ కుమార్, వందన సహకారంతో రూ.10,000/- విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లను హాస్టల్ వార్డెన్ అశోక్ కి సోమవారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణుకుమార్, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, గౌరవ సభ్యులు అనిల్, ఎం ఎస్ ఎస్ వి ప్రసాద్, మాణిక్యాలరావు, నిరంజన్ రావు, సుధీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర -కూచిపూడి : ముువ్వ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కొండేటి ఇందిర,కృష్ణా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు, లైవ్ గివెర్స్ అధినేత (మొవ్వ) డాక్టర్ వేమూరి పరిశుద్ధ రాజు, మొవ్వ మండలం పరిషత్ కోఆప్షన్ సభ్యులు,బేతేలు చర్చ్.నిర్వాహకులు (పెదపూడి) డాక్టర్ అప్పికట్లఇమ్మానుయేల్, ఎంపీడీవో దయాలసుహాసిని, టైపిస్ట్ వైయస్సార్ ప్రసాద్ తదితరులు పాల్గొని కొవ్వొత్తులతో ఏసుక్రీస్తును స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు

లెక్కల క్విజ్ పోటీలు

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ మండలం పెదసనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ లెక్కల దినోత్సవం సందర్భంగా సోమవారం విద్యార్థులకు పాఠశాల ఆవరణలో క్విజ్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం వడ్డే వెంకట సంజీవరావు ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు పీజీ శ్రీనివాస్, ఎస్ వి రమణ ల పర్యవేక్షణలో ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో ఐదు గ్రూపులకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను అభినందించారు.

ఆకట్టుకున్న లెక్కల ఎగ్జిబిషన్

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ పి ఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులఆధ్వర్యంలో కొనసాగిన ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డఉమాశ్రీ పర్యవేక్షించారు. లెక్కల ఎగ్జిబిషన్ తో పాటు విద్యార్థినీ విద్యార్థులకు గణిత ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలను అభినందించారు. హై స్కూల్ సెక్షన్ లలోని విద్యార్థులు ప్రదర్శించిన పలు లెక్కల అంశాలు అందరిని ఆకట్టుకొన్నాయి.

'ముస్తాబు' ప్రారంభించిన మంత్రి సబిత

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి. గొప్ప సంకల్పంతో ముస్తాబు కార్యక్రమం ప్రారంభించామని మంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని మోపిదేవి మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే ఆశ్రమ పాఠశాలల్లో రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం అన్నారు. భావితరాల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థుల చొరవను మంత్రి అభినందించి, మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, రాష్ట్ర గురుకుల పాఠశాల సెక్రటరీ మాధవి లత ఎంపీపీ రావి దుర్గా వాణి,సర్పంచ్ నందిగం మేరీ రాణి, దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రావు (రాజా) జనార్ధన్ రావు, రావి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటను పీడిస్తున్న వాయుకాలుష్యం

- జగ్గయ్యపేటలో ఘనంగా సీపీఐ శతజయంతి ఉత్సవాలు.. భారీగా బైక్ ర్యాలీ
- జండా ఊపి ప్రారంభించిన దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నాడు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదటగా పిల్లలమర్రి భవన్‌లో పతాకావిష్కరణ చేసి, మాజీ ఎమ్మెల్యే దివంగత కామ్రేడ్.పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కామ్రేడ్. మహమ్మద్ మన్సూర్ కు ఘన నివాళులు అర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు... డిపో సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్, కమల సెంటర్, ముత్యాల రోడ్డు మీదుగా భారీ స్థాయిలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎన్టీఆర్ జిల్లా జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ...... సీపీఐ 100 ఏళ్ళ ప్రస్థానంలో ఎన్నో త్యాగాలు చేసిందని పేద ప్రజల కోసం వంద సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఏర్పడి 2025 డిసెంబర్ నాటికి వందేళ్లు పూర్తవడంతో శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. సీపీఐ ఆవిర్భావం నుంచే రైతాంగ సమస్యలను తన ప్రధాన అజెండాగా తీసుకుంది. భూమిలేని పేద రైతులకు భూమి హక్కులు, కౌలుదారులకు రక్షణ, సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పంటలకు గిట్టుబాటు ధర కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది. రైతులు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో భూసంస్కరణలు, రుణమాఫీ, ప్రభుత్వ మద్దతు ధర కోసం సిపిఐ నిరంతరం పోరాడిందనీ, పోరాడుతుందని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం సిపిఐ చేసిన పోరాటాలు ఈ దేశ చరిత్రలో నిలిచిపోయాయి. అశేష పోరాటల ఫలితమైన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిరుగారుస్తుందని అవేదన వ్యక్తం చేశారు.రోజుకు 8 గంటల పని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కులు సాధించడంలో సీపీఐ కీలక పాత్ర పోషించింది. కార్మికులను మనుషుల్లా చూడని పరిస్థితుల్లో యజమానుల దోపిడీకి ఎదిరించి సిపిఐ ధైర్యంగా పోరాడింది. ఈ పోరాటాల మార్గంలో సీపీఐ వేలాది మంది నాయకులు, కార్యకర్తలు జైళ్ల పాలయ్యారు, లాఠీచార్జీలు ఎదుర్కొన్నారు, ప్రాణ త్యాగాలు చేశారనీ గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, ప్రజల కోసం త్యాగాలు చేసిన పార్టీగా సీపీఐ నిలిచింది. ఎర్ర జెండా కేవలం ఒక జెండా కాదనీ అది త్యాగానికి, పోరాటానికి, ప్రజల పక్షానికి చిహ్నామనికొనియాడారు. నేటికీ రైతాంగం సంక్షోభంలో ఉంది. కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ ప్రజల జీవితాలను కుదిపేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో కూడా సిపిఐ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తోంది, సమస్యలపై పోరాటాలకు పిలుపునిస్తోంది. సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేసి రైతు - కార్మిక ఐక్యతను బలోపేతం చేద్దాం.దేశంలో పేదలు, కార్మికులు మరియు సామాన్య ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని స్పష్టం చేశారు. సీపీఐ 100 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో త్యాగాలు చేసిందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తోందని గుర్తు చేశారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలోనూ, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడంలోనూ కమ్యూనిస్టులే ముందుంటారని అన్నారు. శత జయంతి ఉత్సవాల స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుడ్డి రాయప్ప, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజి, నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, మెటీకల శ్రీనివాసరావు, కరిసే మధు, సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రహ్మం,పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, చలపతి రావు, మీరా, ముజీబ్,నీలకంఠం శివ ప్రసాద్,శ్రీనివాస చారి, ఆదాం, మాశెట్టి రమేష్ బాబు, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీకి తూట్లు

- చట్టాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం కుట్ర
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు
- కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ వామపక్షాలు

విశాలాంధ్ర-విజయవాడ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. దేశవ్యాప్త ఆందోళనలు వామపక్షాలు పిలుపు మేరకు నగరంలో వామపక్షల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద కేంద్ర సర్కార్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీ చట్టాన్ని చేసి జీ రామ్ జీ పథకంగా మార్చడం చాల హేయమైన చర్యగా అభివర్ణించారు. స్వాతంత్ర ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించడంలో పాలకులు విఫలమవుతూనే ఉన్నారని అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పు చేయడంతో హక్కుగా సంక్రమించిన ఉపాధిని భవిష్యత్తులో పాలకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుందని. ఇప్పటికే అనేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాలకు ఈ పథకం అమలు తలకుమించిన భారంగా మారి గ్రామీణ ఉపాధి ప్రశార్థకంగా మారే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు. అటువంటి ఈ చట్ట సవరణను వెనక్కి తీసుకోని యదావిదిగా చట్టాన్ని అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. సీపీయం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్ట సవరణ ద్వారా ఉపాధి హామీ కూలీలను కార్పొరేట్ బానిసలుగా మార్చనుందని ఆరోపించారు. అలాగే పథకం అమలులో ఇప్పటి వరకు ఉన్న నిధుల కేంద్ర రాష్ట్రల నిదుల వాటాలను 90 : 10 నుండి 60 : 40 మార్చడమంటే కేంద్ర తన బాధ్యతలను రాష్ట్రాలపై నెట్టి కష్టజీవుల కూలి పనులు పూర్తిగా ప్రశార్థకంగా మార్చే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. ఉపాధి హామీ కార్డుల హేతుబద్ధీకరణ పేరుతో లబ్ధిదారుల కుదింపు ద్వారా అనేక మంది ఉపాధి దూరమై వలస కూలీలుగా, కార్పొరేట్ బానిసలుగా మారతారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ పనులలో కీలకమైన 60 రోజులను ఈ పథకం నుండి మినహాయించడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులు పనులకు భవిష్యత్తులో ఆకలి చావులవైపు, వలసల వైపు గ్రామీణ భారతం ప్రయాణించే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానంపై పోరాడాల్సిన అవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, సీపీఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) నాయకులు రామకృష్ణ, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్, ఆర్ఎస్ పి నాయకులు జానకి రాముడు, సిపిఐఎంఎల్ (లిబరేషన్) నాయకులు ఈశ్వర్, సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణరావు, పంచదార్ల దుర్గంబ, మూలి సాంబశివరావు, అప్పురుబోతు రాము, సంగుల పేరయ్య, సిపిఎం నాయకులు బోయి సత్తిబాబు, గాదె ఆదిలక్ష్మి, సుబ్బారెడ్డి తదితరులు వామపక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుల కన్నీటి వేదన

-సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-కలెక్టర్‌ను కలిసిన బంజారా సేవా సంఘం నాయకులు

విశాలాంధ్ర-ఎ.కొండూరు: మండలంలో కిడ్నీ బాధితుల సంఖ్య రోజురోజుకు పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తమ సమస్యకు శాశ్వతమైన పరిష్కారాం చూపించి తమ ప్రాణాలను కాపాడాలని రోదిస్తూ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కిడ్నీ తీవ్రమవుతున్న తరుణంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బాధిత ప్రాంతాల్లో పర్యటించింది. ఈ పర్యటనకు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జటావత్ బాలాజీ నాయక్ నేతృత్వం వహించగా, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. చక్రి నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. దీప్లానగర్ తండా, ఎ.కొండూరు తండా, మాత్రియ తండా, చైతన్య నగర్ తండాల్లోని పలువురు కిడ్నీ బాధితులను సంఘం నేతలు పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. సోమవారం మీ కోసం కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ ను కలిసి కిడ్నీ సమస్యలపై పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చక్రి నాయక్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా వందలాది మంది గిరిజనులు మూత్రపిండ వ్యాధులతో మృతి చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలకు ఎటువంటి చలనం లేకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మూత్రపిండ వ్యాధిగ్రస్తులకు నెలకు కనీసం రూ.25 వేల పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక అంబులెన్స్, పోషకాహారం, అవసరమైన అన్ని రకాల మందులను ఉచితంగా అందించాలని కోరారు. ఎ.కొండూరు ప్రాథమిక వైద్యశాలలో ఉన్న ఆరు పడకల డయాలసిస్ కేంద్రాన్ని 15 పడకల డయాలసిస్ కేంద్రంగా విస్తరించడంతో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సూచించారు. అలానే నెఫ్రాలజీ వైద్యున్ని 24 గంటలు అందుబాటులో ఉంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు కిడ్నీ వ్యాధుల మూలకారణాలను గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీఎంఆర్ బృందాలతో రక్త నమూనాలు సేకరించాలని, మండలంలోని 21 గ్రామపంచాయతీలు, 22 అనుబంధ తండాల్లో కిడ్నీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ దొర స్వామి నాయక్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ, సేవ నాయక్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి లాల్ నాయక్, రామకృష్ణ నాయక్, తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ చుట్టుగంట లోని ఓ ట్రాన్స్ ఫార్మర్ లో తలెత్తిన సమస్యను విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శరవేగంగా పరిష్కరించారు. చుట్టుగుంట లోని విశాలాంధ్ర వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. స్థానికులు సమాచారం ఇచ్చిన వెంటనే లైన్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, లైన్‌మెన్ శరత్‌బాబు, టీ.వెంకటేశ్వరరావు, ఎన్. హనుమంతులు శరవేగంగా ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మతులు చేశారు.

చిరుధాన్యాల సాగు పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయశాఖ ప్రచురించిన చిరుధాన్యాల సాగు పుస్తకాన్ని కలెక్టర్ జి లక్ష్మీశ ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత, న్యూట్రిషన్ మిషన్ పథకము 2025-26 క్రింద తక్కువ సారవంతమైన , అరకొరగా నీటి సౌకర్యము ఉన్న నేలల్లో ఆకస్మిక వాతావరణ మార్పులకు అనువైన పురాతన కాలం నాటి సాంప్రదాయ పంటలు వేయడం ఉత్తమమన్నారు. జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడానికి వ్యవసాయ అధికారి ప్రచురించిన చిరు ధాన్యాల సాగుకు మేలైన యాజమాన్య పద్ధతులు పుస్తకాలను ఆవిష్కరించడం మంచి పరిణామమన్నారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయవాడ: స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. డీఆర్ డీఏ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్ ను ఆయన సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ వనరులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రచార సామగ్రిని, వివిధ మహిళా సంఘాలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసి, ఉత్పత్తి చేసిన ఉత్పత్తుల స్టాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడం ఎంత ముఖ్యమో.. వాటిని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం అంతకంటే ఎక్కువ ప్రధానమని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఏ పీడీ నాంచారరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నిజమైన కమ్యూనిస్టుకు నిదర్శనం ఇజ్జాడ

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ నగర సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ ఇజ్జాడ అప్పలనాయుడు 8 వర్ధంతి పార్టీ 6వ డివిజన్‌లో సోమవారం స్థానిక బ్రహ్మానందరెడ్డినగర్ సెంటర్‌లో అప్పలనాయుడు స్మారక శిలఫలకాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు అప్పలనాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని బలంగా నమ్మిన నాయకుడు అప్పలనాయుడని గుర్తుచేశారు. విజయవాడ నగరంలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతానికి ఎనలేని కృషి చేసి ప్రజా శ్రేయస్సే పరమావదిగా తన తుది శ్వాసవరకు నిలిచినా నాయకుడని అన్నారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిన తరుణంలో అనేక పర్యాయాలు కార్పొరేటర్‌గా ఎన్నికై సుదీర్ఘ కాలం ప్రజా క్షేత్రంలో ప్రజల మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా డివిజన్ సమగ్రాభివృది కోసం పాటుపడి ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన నాయకులలో అగ్రగణ్యుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యురాలు ఇజ్జాడ లక్ష్మి, డివిజన్ సహాయ కార్యదర్శులు కాళ్ళ శ్రీనివాసరావు, కరణం రామారావు(కొండా), కోశాధికారి ఎన్.పాపినాయుడు, స్థానిక నాయకులు గంధవరపు వెంకట్రావు, కలిశెట్టి భాస్కరరావు, పడాల గణేష్, ఎన్.సురేష్, మెగాడా రమణ, ఇజ్జాడ పెద్ద లక్ష్మి, ఎన్.భాగ్యలక్ష్మి, కాసుల పద్మ, మణికుమారి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

బిల్లు రద్దుకు కంకణ బద్దులు కావాలి

-సీహెచ్ కోటేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర-రెడ్డిగుడెం: గ్రామీణ నిరుపేదలకు కనీస ఆహార భద్రతను కలిపించే ఎంజిఎన్ఆర్ఈజిఏ అనే చట్టాన్ని అమానుషంగా రద్దు చేయడం దుర్మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు మండిపడ్డారు. ఈ దుష్ట బిల్లును నిరసిస్తూ సీపీఐతో పాటు వామపక్షాలు, వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన పిలుపు మేరకు జరుగుతున్న నిరసన ఉద్యమంలో భాగంగా రెడ్డిగూడెం మండలం రాఘవాపురంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి సీహెచ్ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు ముందు గ్రామంలో పెద్ద పెట్టున నినాదాలతో ప్రదర్శన జరిపారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ అక్రమంగా ప్రవేశపెట్టిన విబిజి రాంజీ బిల్లును రద్దు చేసేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న పోరాటాలకు గ్రామీణ పేదలంతా కంకణ బద్దులు కావాలని పిలుపు నిచ్చారు. ఎంజిఎన్ఆర్ కేంద్రం 90 శాతం రాష్ట్రాలు పది శాతం నిధులను భరించాల్సి ఉండగా.. నూతనంగా వచ్చిన బిల్లులో రాష్ట్రాల వాటాను 40 శాతానికి పెంచటం ఈ పథకాన్ని పూర్తిగా సమాధి చేయటం అవుతుందని కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. అత్యంత ప్రమాదకరమైన ఈ నూతన బిల్లును పూర్తిగా రద్దు చేసేంతవరకు పేదలంతా సమైక్యంగా ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టా సుబ్బారావు, నమ్మిక శ్రీనివాసరావు, రాంబాబు, కే అబ్బులయ్య, తిరుపతిరావు, కట్టా సామ్రాజ్యం, వరలక్ష్మి, నమ్మిక సరోజ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

దోమల నిర్మూలనకు విస్తృత చర్యలు చేపట్టాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో దోమల నిర్మూలనకు విస్తృత చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా సోమవారం ఎంజీ రోడ్‌లోని ఈట్ స్ట్రీట్, డీవీ మేనర్ రోడ్, లబ్బీపేట ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యను నిర్మూలించాలని, అందుకు అనుగుణంగా విస్తృత తీసుకోవాలని, యాంటీ లార్వే ఆపరేషన్లు ప్రతి నిత్యం జరుగుతుండాలని ప్రతి ఫ్రైడే ఖచ్చితంగా డ్రైడే కార్యక్రమాలు ప్రతి వార్డులో నిర్వహించి ప్రజలు వారి ఇంట్లో నీటి నిల్వలు లేకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సైడ్ డ్రెయిన్లు శుభ్రపరుస్తూ నగరంలో నీటి నిల్వలు ఎక్కడా లేకుండా చూసుకోవాలని, కాళీ స్థలాల్లో నీరు నిలువలేకుండా సంబంధిత యజమమానులకు నోటీసులు పంపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో దోమల సమస్యలను పరిష్కరించి ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఈ పర్యటనలో సీఎంవోహెచ్ డాక్టర్ అర్జునరావు, సీసీపీ సంజయ్‌రత్నకుమార్, ఇన్‌చార్జి సీఈ సత్యకుమారి, ఈఈ సామ్రాజ్యం, ఏసీపీ మోహన్‌బాబు, ఏఎంవోహెచ్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

వీఎంసీలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద సోమవారం సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర కేక్‌కట్ చేసి వీఎంసీ అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహనం, ఓర్పు, నేర్పుతో విదులు నిర్వహిస్తే నగరం మరింత పురోగతి సాదిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీపీ సంజయ్‌రత్నకుమార్, ఇంచార్జి సీఈ సత్యకుమారి, సెక్రటరీ సెల్ సూపరింటెండెంట్ సబిత, సిబ్బంది పాల్గొన్నారు.

వీఎంసీ పీజీఆర్ఎస్‌లో 26 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 26 అర్జీలు అందినట్లు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులు తెలియజేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని వేగవంతంగా అందిచాలని అన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంపై రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ జరుతుందని అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి సమస్యలను పరిష్కరించాని, ఎట్టిపరిస్తితుల్లో సమస్యలు పునరావృతం కాకూడదని ఆదేశించారు. అనంతరం సిచివాలయ సిబ్బందితో టెలికాన్ఫరెన్సు నిర్వహించి నగరంలోని పలు ప్రాంతాల్లో కేబుల్ వైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని, వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా కేబుల్ యజమానులు సిరిచేసుకునేలా చూడాలని ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి రోడ్లుపై ఉంచి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీంద్రరావు, డిప్యూటీ కమిషనర్ సృజన, సీసీపీ సంజయ్‌రత్నకుమార్, సీఎంవోహెచ్ అర్జునరావు, సీఈ సత్యకుమారి, అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పిట్టల శ్రీదేవి

వైస్ చైర్మన్ గా అమ్మినేని జ్వాల ప్రసాద్

విశాలాంధ్ర నందిగామ:-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ గా అమ్మినేని జ్వాల ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గౌరవ అధ్యక్షురాలుగా హాజరుకాగా ప్రభుత్వపరంగా పాలక పక్షం ప్రమాణస్వీకారం నిర్వహించి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దాని ద్వారానే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు మార్కెట్ యార్డ్ ద్వారా రైతులకు సరళమైన ధరలకే ఎరువులు విక్రయించడం జరిగిందని,సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే అపరాల కొనుగోలు కేంద్రాలను కూడా కొద్ది రోజుల్లోనే ప్రారంభిస్తామని అన్నారు గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా నేడు దాన్యం కొనుగోలు ప్రక్రియను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసిందని కొనుగోలు చేసిన 12 గంటల లోపు రైతులకు ఎకౌంటు నందు డబ్బులు పడుతున్నాయని అన్నారు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం నిర్వహించిన పిట్టల శ్రీదేవిని,వైస్ చైర్మన్ గా అమ్మినేని జ్వాల ప్రసాద్ ను, పాలకపక్షాన్ని ఆమె అభినందించి వారి సీట్లలో ఆసీనులను చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మేనేజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME & SURNAME

I, **POPURI SITA MANI** (Old Name), **W/O. BOKKA SRINIVASU,** Resident of D.No.74-13/2-2, Flat No.D-2, S.L.V. Residency, Ramdoot Nagar, New RTC Colony, Vijayawada-7, NTR Dist, Andhra Pradesh. I have Changed my name & Surname as **BOKKA SEETHA MANI** (New Name & Surname), **W/O. BOKKA SRINIVASU,** Here-after my name is Known as **BOKKA SEETHA MANI** (New Name), **W/O. BOKKA SRINIVASU,** for all purposes.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

'జైన్'లో మ్యాథ్స్ మార్వెల్ ఎక్స్‌పో-2025

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సంగడిగుంట జైన్ హై స్కూల్‌లో 'మ్యాథ్స్ మార్వెల్ ఎక్స్‌పో-2025ను నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని స్మరించు కుంటూ, ఆయన పేరుతో విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులు, నమూనాలు, ఆలోచనా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'అంకెల అద్భుత లోకం' పేరుతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను డాక్టర్ మున్ను పరిశీలించి విద్యార్థుల సృజనాత్మకతను, తార్కిక ఆలోచనా శక్తిని ప్రశంసించారు. ఈ తరహా ప్రాజెక్టుల ద్వారా విద్యార్థుల్లో ఆవిష్కరణ శక్తి, విశ్లేషణాత్మక దృష్టి, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఈ విద్యార్థులు శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, గణిత నిపుణులు, పరిశోధకులుగా ఎదిగి సమాజానికి సేవ చేసే స్థాయికి చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. జైన్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభకు ఈ మ్యాథ్స్ ఎక్స్‌పో ఒక నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పి.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను తల్లిదండ్రులు, స్థానికులు సందర్శించి విద్యార్థులను అభినందించారు.

'సుమేధ'లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, గణిత శాస్త్ర అధ్యాపకులు బాబు, వేణుబాబు, దుర్గాదేవి, లావణ్య, ఎస్తేరురాణి లను సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజున గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి కారణాన్ని తెలియజేస్తూ ఆయన గొప్పదనం, గణితశాస్త్ర అభివృద్ధికి చేసిన కృషి గురించి తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల గణిత సూత్రాలు, ప్రశ్నలతో సందడి చేశారు. గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రసంగిస్తూ గణితం యొక్క ప్రాముఖ్యతను, గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాంబాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4

విశాలాంధ్ర-మంగళగిరి : మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజు ఉత్సాహంగా సాగింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఎనిమిది జట్ల మధ్య నాలుగు మ్యాచ్‌లు నిర్వహించారు. అంబే ద్కర్ లెవెన్స్ ఈమని-పీసీ లయన్స్ కాజ మ్యాచ్‌లో పీసీ లయన్స్ కాజ, లెవెన్ తండర్స్-సాయి సీసీ లెవెన్ మ్యాచ్‌లో లెవెన్ తండర్స్, గల్లీ వారియర్స్-కొత్తపేట సూపర్ కింగ్స్ మ్యాచ్‌లో కొత్తపేట సూపర్ కింగ్స్, పవన్ సీసీ-హనుమాన్ యూత్ మ్యాచ్‌లో పవన్ సీసీ జట్లు గెలుపొందాయి. ప్రతి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.3 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొనగా టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు పోటీలను పర్యవేక్షించారు.

పెనుమాకలో షటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-తాడేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సోమ వారం పెనుమాకలో షటిల్ టోర్నమెంట్‌ను పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు, వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, రాష్ట్ర మున్సిపల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి తాడేపల్లి మండల అధ్యక్షులు ఎ.నాగయ్య, కళ్ళం రాజా, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మేక వెంకట్రామిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు, నాల్గవ బహుమతి రూ.5 వేలు పెనుమాక వైసీపీ నేతలు స్పాన్సరింగ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, అభిమానులకు, కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పెనుమాక గ్రామ అధ్యక్షులు మేకా వెంకట శివారెడ్డి, తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు దామేష్ రెడ్డి, పెనుమాక గ్రామ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, ఇతర వైసీపీ నేతలు ఆధ్వర్యంలో నిర్వహించారు.

మాణిక్యరావుకు శుభాకాంక్షలు తెలిపిన రాజకుమారి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ఇటీవల గుంటూరు టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పిల్లి మాణిక్యరావును టిడిపి మహిళా నాయకురాలు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సెనక్కాయల రాజకుమారి సోమ వారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లి మాణిక్యాలరావు నాయకత్వంలో టీడీపీ పార్టీ జిల్లా స్థాయిలో మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. పార్టీని ప్రజల్లోకి మరింత దగ్గర చేయడంలో తాను కూడా మహిళా నాయకురాలిగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, అలాగే జిల్లా అధ్యక్షుడిగా ఆయనకు పూర్తి సహకారం అందిస్తామని ఆమె తెలిపారు.

డీబీఆర్సీ ఎక్స్‌ఫో-2025 ప్రారంభం

విశాలాంధ్ర-పట్టిచెరుకూరు : స్థానిక గోరంట్లలోని 'ది స్కెయర్ కన్వెన్షన్ హాలు నందు అణగారిన కులాల సాధికారత కోసం కృషి చేస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆయా వర్గాల జీవన స్థితిగతులు వారి సంక్షేమం, అభివృద్ధికి డీబీఆర్సీ-2025లో చేసిన కార్యక్రమాలు..సాధించిన ఫలితాలపై ఎక్స్‌ఫో సోమవారం జరిగింది. ఈ ఎక్స్‌పోను మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు ఘనంగా ప్రారంబించారు. అనంతరం నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ డీబీఆర్సీ జీవితాల్లో మార్పు కోసం డీబీఆర్సీ చేస్తున్న కృషిని అభినందించారు. సీఎం చంద్రబాబు సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రూపొందించిన పీ-4 కార్యక్రమంలో డీబీఆర్సీ పాల్గొనటం ద్వారా ఆయా వర్గాలకు మేలు సమకూర్చటానికి అవకాశం ఉంటుందన్నారు. చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఎన్‌జీఓ అవార్డ్ సాధించిన డీబీఆర్సీ మరిన్ని పురస్కారాలు భవిష్యత్‌లో సాధించగలరని ఆశాభావం వ్యక్తంచేశారు.

డీబీఆర్సీ సంస్థ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8 జిల్లాల్లో 2 లక్షల కుటుంబాలతో తమ సంస్థ క్షేత్ర స్థాయిలో పని చేస్తుందని, ఇటీవల మెంథా తుఫాను కారణంగా నష్టపోయిన దళిత గిరిజన కులాలకు ఒక కోటి యాభై లక్షల రూపాయలు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసి ఆర్థికంగా ఆదుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి, చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్, నాగలక్ష్మి, రమాదేవి, మల్లెల చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధి హామీ పథకం ఉపసంహరణకు

కేంద్రంపై ఒత్తిడి తేవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-తెనాలి : కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఏలను క్రమంగా నిర్వీర్యం చేస్తూ గ్రామీణ పేదల కష్ట జీవుల ఉపాధిని దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా సోమవారం స్థానిక గాంధీ చౌక్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజీఎన్ఆర్ఈజీఏకు కేంద్రం చేసిన సవరణలపై పెద్దఎత్తున తిరుగుబాటు మొదలైందని, దీని వల్ల రాష్ట్రంపై ప్రతి ఏటా దాదాపు రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతుందని అన్నారు. మోదీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించు కునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. ఈ చట్టం యధావిధిగా కొనసాగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాలు, ప్రజా సంఘాలు అందర్నీ కలుపుకుని పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి బాబు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10 వామపక్ష పార్టీలు నిరసనకు పిలుపునిచ్చాయని, దేశవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని జిల్లాల్లో ఆందోళన కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రాలకు 10 శాతం ఉండగా ప్రస్తుతం 60-40గా మార్చడంలో కష్టజీవులకు కూలి పనులు ప్రశ్నార్థకంగా మారాయని తెలియజేశారు. పనిదినాలు 100 నుంచి 125 రోజులకు పెంచుతున్నట్లు కేంద్రం చెప్పటం ప్రజలను మభ్యపెట్టేందుకు చేస్తున్న ప్రయత్నం అని వాదనలు ఉన్నాయని అన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయటం మళ్లీ మళ్లీ ఆకలి చావులు వలసలు పెరిగే ప్రమాదం ఉందని తెలియజేశారు. అనంతరం సీపీఐ(ఎంఎల్) నాయకులు సయ్యద్ ఈసుబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ వంటి ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలు గ్రామీణ ఉపాధి మామీ పథకాన్ని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. మొత్తంగా ఈ చట్టమే నిలిచిపోయే ప్రమాదం ఉందని గుర్తుచేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి కష్టజీవుల్ని, పేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, తెనాలి పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు, ఏఐటీయూసీ తెనాలి నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, సీపీఐ సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ మాస్టర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్, జిల్లా అధ్యక్షులు గండు శివ, రవి, కోట్లు, తేజ, సీపీఐ ఎంఎల్ పార్టీ నాయకులు ఆరే సుధీర్, ఊట్ల భార్గవ్, కల్వకొల్లు ఆంజనేయులు, కొత్తవరపు కోటి, మేడికొండ నాగార్జున, సీపీఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి, ఎస్.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదవీ విరమణ 62యేళ్లకు పెంచాలి

ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సుధీర్ బాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసఫ్ సుధీర్ బాబు అన్నారు. గుంటూరు నగరంలోని ఎస్టీయూ భవన్‌లో ఏపీ మోడల్ స్కూల్స్ ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్స్ సమస్యలపై ఏపీ మోడల్ స్కూల్స్ ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జోసఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ సీపీఎస్ ఉపాధ్యాయుల మ్యాచింగ్ గ్రాంట్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపాల్స్ పదోన్నతులను వెంటనే చేపట్టాలని, ఫిట్మెంట్ అమలు, పే ప్రొటెక్షన్ గురించి, సర్వీస్ రూల్స్ సాధించాలని, సెలవు రోజులలో స్టడీ అవర్స్ తగ్గించాలని, తెలుగు, హిందీ భాషా పండితుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ సమస్యలను భవిష్యత్తులో పరిష్కరించుటకు ఎస్టీయూ ముందుండి పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. గతంలో కూడా మోడల్ స్కూల్స్‌కి పీఆర్సీ, ఐఆర్ అదేవిధంగా 010 పద్దు కింద జీతాలు ఇచ్చేవిధంగా చేయుటలో ఎస్టీయూ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ ఎస్టీయూ అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి స్టడీ అవర్స్ విషయంలో ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించాలని, పదవ తరగతి విద్యార్థులకు స్లిప్ టెస్ట్ పెట్టి వాల్యుయేషన్ చేసి మార్కులు నమోదు చేయుటకు ఎక్కువ సమయం కావాలని, వెబ్ ఎక్స్ మీటింగ్స్ తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏపీ మోడల్ స్కూల్స్ ఎస్టీయూ అధ్యక్షులు పి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి పి.శౌరిరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం.ప్రభుదాసు, ఉపాధ్యక్షులు వల్లెపు శ్రీనివాసరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ మేరీ వేలాంగిణి, సిహెచ్ ఝాన్సీ వాణి, పద్మజ, విజయలక్ష్మి, పద్మావతి, మేరీ సూజన్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను పూర్తిస్థాయిలో సర్వే చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలోని వక్ఫ్ బోర్డుకి చెందిన భూములను పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు ఏర్పాటుకు వక్ఫ్ బోర్డు, సర్వే, రెవిన్యూ అధికారులు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇంటర్ డిపార్ట్మెంటల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులు మేరకు జిల్లా వక్ఫ్ అఫీసర్‌గా డీఆర్వో, మండల వక్ఫ్ అఫీసర్‌గా సంబంధిత మండల తహసిల్దార్ వ్యవహరిస్తూ వక్ఫ్ భూములు ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలు, రిజిస్ట్రేషన్‌లపై వక్ఫ్‌బోర్డు అధికారులు లిఖిత పూర్వకంగా వివరాలు అందిస్తే సంబంధిత అధికారులతో విచారణ చేయించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే పూర్తి అయిన భూములు ఆక్రమణ కాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జేసీ శ్రీవాస్తవ, కమిషనర్ శ్రీనివాసులు, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-తెనాలి : ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం దొరుకుతాయని సంఘ కార్యక్రమాల స్ఫూర్తిదాయకంగా ఉంటాయని రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య అన్నారు. తెనాలిలో ఎన్జీవో కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో వివిధ నామినేటెడ్ పోస్టుల్లో నియమితులైన పద్మశాలి ప్రతినిధులు ఉద్యోగ విరమణ చేసిన వారు నూతనంగా ఉద్యోగం సాధించిన యువకులు వివిధ రకాల పురస్కారాలు అందుకున్న మొత్తం 80 మందిని ఘనంగా సత్కరించారు. అనంతరం సంఘ నూతన సంవత్సర కాలమానిని, క్యాలెండర్లను ఆవిష్కరించారు. సంఘ సభ్యులు తిరువీధుల నాగేశ్వరరావు, గొట్టుముక్కల సుబ్బారావు, అందె బాలచంద్రమౌళి, బిట్రా సుబ్బారావు, చిట్యాల జ్యోతి, కందుల శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసమూర్తి, 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు 400 మందికిపైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

మహాత్ముని పేరు మార్చడం దారుణం

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో సోమవారం పెదకాకాని ఎన్టీఆర్ సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి), సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డిలు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించి వికసిత భారత్ జీ రామ్ జి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపటం జాతీయ పితను అవమానపరచటమేనన్నారు. చట్టం నుంచి మహాత్ముని పేరును తొలగించటం హేయమైన చర్యగా అభివర్ణించారు. పేద ప్రజల పక్షాన వామపక్ష పార్టీలు పోరాడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడి చేయడాన్ని ప్రజలు సహించరన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు ఉపాధి పథకానికి ఇచ్చేదని కొత్త చట్టం ప్రకారం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం చట్టం చేయడం వలన పేద రాష్ట్ర ప్రభుత్వాలపై నిధుల భారం పడటం వల్ల పేద రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేవని తద్వారా ఈ పథకం నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ చట్టం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ గౌరవార్థం ఉపాధి హామీ పథకానికి పెట్టిన పేరును శాశ్వతంగా ఉంచాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించడంతోపాటు ఉపాధి కూలీలకు భద్రత కల్పించాలని వేసవి సమయంలో గుడారాలు వేయడంతోపాటు మజ్జిగ, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లాంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేతినేని అగస్టీన్, కోసం నాగిరెడ్డి, షేక్ బాసిదు, బొట్టు శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, కోటిపల్లి సత్య నారాయణ, రామిశెట్టి శ్రీనివాసరావు, గోపి సుబ్బారావు, వి.శివయ్య, సాంబయ్య, నారా ప్రసాద్, సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, సిహెచ్ విజయలక్ష్మి, దేవిక, ఖాదర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం రద్దు ప్రయత్నాలు ఆపాలి

విశాలాంధ్ర-తుళ్లూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో తుళ్లూరు ఎంపీడీవో శిల్పకు వినతి పత్రం సమర్పించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజు గారు' మరియు 'మిషన్ అజీవిక గ్రామీణ్' అనే కొత్త బిల్లును తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తోందని, రాష్ట్రాలపై భారం మోపే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుని కార్మికులకు న్యాయం చేయాలని ఈ వినతిలో కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతూ ఈశ్వరరావు మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీలు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. కొత్త చట్టం పేరుతో ఉపాధి కార్మికుల హక్కులను నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రంలో సన్న, చిన్న రైతుల భూములు అభివృద్ధి చెందడంతో పాటు కాలువలు, చెరువుల పూడికతీతతో భూగర్భజలాలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. కరోనా సమయంలో పరిశ్రమలు, రవాణా నిలిచిపోయినప్పటికీ ఉపాధి హామీ చట్టం కార్మికులకు ఉపాధి కల్పించి జీవనాధారంగా నిలిచిందన్నారు. పని అడిగినప్పుడు పని కల్పించే హక్కును తొలగించి, ప్రభుత్వం చెప్పినప్పుడు మాత్రమే పని చేయాలనే కొత్త విధానం కార్మిక హక్కులపై దాడి అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూటికి 60 శాతం మంది వ్యవసాయ కార్మికులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, అయినప్పటికీ పార్లమెంటులో వారి తరపున మాట్లాడే ప్రజాప్రతినిధులు లేకపోవడం బాధాకరమని అన్నారు. కార్మిక వ్యతిరేకమైన ఈ కొత్త బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఖమ్మం పార్టీ దేవునిదయ, షేక్ నాగుల్ మీరావలి, బెజవాడ యాకోబు, తోకల అనురాధ, తోకల జయమ్మ, తోకల పాములమ్మ, శానం సుజాత, వరగాని శ్రీనివాసరావు తదితరులు

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల పిలుపు మేరకు ఆత్మకూరు గ్రామంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వామపక్షాల మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వుద్దంటి దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ 2005లో వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల 12 కోట్ల మందికి పని హక్కుగా మారింది. గ్రామీణ కార్మికుల జీవన ప్రమాణాలు కొంత మెరుగుపడింది. అయితే బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన నాటి నుంచి ఈ చట్టానికి బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు తగ్గించి ఈ పథకాన్ని నీరు కార్చింది. ఇప్పుడేమో ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేసి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ పథకంగా పేరు మార్చి పేదలకు ఉపాధిని దూరం చేస్తుంది. ఈ పథకం కారణంగా రాష్ట్రాల మీద అదనపు భారం పడుతుంది కానీ రాష్ట్రంలో అధికార కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైసీపీ పార్టీ ఈ బిల్లు ఆమోదానికి ఓటు వేసి కేంద్ర ప్రభుత్వాన్ని అడుక్కునే పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. ఇదే కాకుండా పేద గ్రామీణ కార్మికులకు నష్టం కలిగించే అనేక అంశాలు ఈ పథకంలో ఉన్నాయి. కావున ప్రతిఒక్కరు విబి-జి రామ్ జి బిల్లును వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు ముసలి పకీరయ్య, జాలాది విజేంద్రరావు, వల్లభాపురపు సాంబశివరావు, గద్దం అజయ్ కుమార్, వెంగళ ఏడుకొండలు, బిట్రా రాంబాబు, ఆనందం బాబ్జి, వద్ది సురేష్, జిజియ్య, డి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

విశాలాంధ్ర-మంగళగిరి : గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గత 20 ఏళ్లుగా కోట్లాది గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు ఉపాధి పొందుతున్నారని, ఈ చట్టాన్ని పేరు మార్పులు, నిధుల కోతలతో నిర్వీర్యం చేయడం అన్యాయమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి సీపీఐ పట్టణ మండల కార్యదర్శులు అన్నవరపు ప్రభాకర్, జాలాది జాన్ బాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, వార్డు శాఖ కార్యదర్శులు చిన్ని సత్యనారా యణ, ఆకురాతి శ్రీనివాసరావు, చేబ్రోలు రంగా, గండికోట దుర్గారావు, నాయకులు ఎస్‌కే సుభాని, నందం చిన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు తులసి రాయుడు, నరసయ్య, సీతయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగం, జీవనాధారంపై దాడి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం బదులుగా కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రతిపాదిత బిల్లు ఉపాధి హామీ చట్టం స్వభావాన్ని పూర్తిగా మార్చిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు తెలిపారు. స్థానిక ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు గ్రామీణ పేద కార్మికుల హక్కుల మీద ప్రత్యక్ష దాడి మాత్రమే పరిగణించరాదని రాజ్యాంగ మౌలిక స్వభావం మీద మోదీ ప్రభుత్వం దాడి చేస్తుందని విమర్శించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హక్కును కల్పించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అణిచివేత ధోరణిని ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి సోమేపల్లి వీరాంజనేయులు, మండల కార్యదర్శి మామిడి అంకమ్మరావు, కార్యవర్గ సభ్యులు మేడా తాతారావు, ఏఐటీయూసీ నాయకులు గోపిరెడ్డి నాగిరెడ్డి, సిద్ధి రవి, పసుపులేటి వీరయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నార్ను

శ్వాసకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ కాశీరాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ పి.కాశీరాం అన్నారు. ఆదివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కాశీరాం మాట్లాడుతూ ఊపిరితిత్తులు మన శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ అందించే ముఖ్యమైన అవయవం అని, దీనికి సమస్య ఉత్పన్నమైతే శరీరంలోని మిగిలిన అవయవాలకు ఆక్సిజన్ సరిపడా అందక ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. ఇటీవల వాహనాల విపరీత వినియోగం వల్ల కానీ.. చెట్లను తొలగించటం వల్ల కానీ ఇంకా ఇతరత్రా కారణాల వల్ల కూడా వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉందని, అందువల్లే ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం నివారణలో ప్రజలందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ.. మొక్కలను పెంచుతూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ 'నీమోపోకల్' అనే వ్యాక్సిన్‌ను జీవితంలో ఒక్కసారి వేయించుకుంటే మంచిదని, ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల పెద్ద సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. శీతాకాలంలో 'ఫ్లూ వైరస్ వల్ల ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ప్రతి సంవత్సరం శీతాకాలం ప్రారంభానికి ఒక నెల ముందు ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకుంటే వైరస్ బారినపడకుండా ఉండొచ్చన్నారు. ప్రస్తుతం ఫ్లోమీటర్ ద్వారానే కాకుండా లంగ్ ఓసిలోమీటరీ అనే పరీక్ష ద్వారా మన ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తెలుసుకుని ఊపిరితిత్తులకు ఏదైనా సమస్య ఉంటే తగు వైద్యం తీసుకోవడం ద్వారా సమస్య పెద్దది కాకుండా చేసుకోవచ్చని చెప్పారు. ఇటీవల ఊపిరితిత్తులకు స్క్రబ్ టైఫస్ అనే వైరస్ సంక్రమించి ప్రాణాంతకానికి దారితీస్తుందని, మూడు రోజులకు మించి జ్వరం, దగ్గు, జలుబు లాంటి లక్షణాలు కనబడితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి తగు వైద్యం తీసుకోవాలని కోరారు. సాధారణంగా శ్వాసనాళాలు సన్నబడ్డా లేదా గుండెకు సంబంధించిన సమస్య తలెత్తినా ఆయాసం అనిపిస్తుందని, ఒకవేళ శ్వాసనాళాలు సన్నబడి సందువల్ల వచ్చిన ఆయాసం అయితే డాక్టర్‌ను సంప్రదించి వారు సూచించిన ఇన్హేలర్ లేదా రోటాకాప్స్ ఉపయోగించాలని పేర్కొన్నారు. ముక్కుల ద్వారా శ్వాస సరిగా ఆడటం లేదని ఇష్టానుసారంగా నసల్ స్ప్రే వాడరాదని, డాక్టర్ సలహాతో మాత్రమే స్ప్రే వాడాలని సూచించారు. డస్ట్ ఎలర్జీ ఉన్నవారు మాస్కులు ధరిస్తూ జాగ్రత్తగా ఉండాలని, నేడు ఫుడ్ ఎలర్జీకు సంబంధించిన అనేక పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, యోగ, ప్రాణాయామం లాంటి వ్యాయామాలు చేస్తూ శ్వాసకోశ సమస్యలు తలెత్తకుండా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని అన్నారు.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 45 / 2024
బిట్వీన్ :
షేక్ షరీఫ్ ...పిటీషనర్
మరియు
జమ్మిగుంపుల శ్రీనివాసరావు మరియు 8 ఇతరులు ...రెస్పాండెంట్స్
జమ్మిగుంపుల శ్రీనివాసరావు, S/o. కోటేశ్వర రావు, హిందూ, R/o.పులిపాడు గ్రామం, గురజాల (మం), పల్నాడుజిల్లా.
పై పేరొన్న పిటీషనర్ పైన పేర్కొన్న శ్రీ కోర్టు వారు ఐ.పి. పిటీషన్ దాఖలుచేయగా పైన పేర్కొన్న మీకు ఎన్ని పర్యాయములు ప్రొసెస్ కట్టినా మీరు కోర్టుకు హాజరు కానందున శ్రీ కోర్టువారు పేపర్ ప్రకటనకు ఆర్డర్ వేసి యున్నారు. మీరు ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది.24-12-2025కి వాయిదా వేసి యున్నారు.కావున సదరు వాయిదారోజు ఉ.గం. 10.30ని॥లకు మీరు స్వయంగా గాని,వకీలు ద్వారా గాని హాజరుఅయి మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనియెడల సదరు పై నెంబరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా తేది: 24-12-2025.
కొంగర హరి సత్యనారాయణ
పిటీషనరు తరపు న్యాయవాది, గురజాల, సెల్ : 9866172483

ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు అందిస్తాం: లావు, జీవీ

విశాలాంధ్ర - బొల్లాపల్లి : జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గృహానికి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బొల్లాపల్లి మండలం, రేమిడిచర్ల గ్రామంలో జేజేయం పథకం ద్వారా నిర్మాణం చేపట్టిన పైప్లైన్ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా పైపులైన్ నిర్మాణానికి 65 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి గృహానికి మంచినీటి కులాయిని ఏర్పాటు చేసి సురక్షిత త్రాగునీటిని అందించి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం లో పైప్లైన్ నిర్మాణానికి 5.85 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు తో పాటు, ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పేరు మార్పు.. పేదల కడుపు కొట్టే చర్యే

గాంధీజీ విగ్రహం వద్ద సీపీఐ నేతల నిరసన

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నిరుపేదల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశమని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు విమర్శించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)గా మార్చి బిల్లును కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని మోడ రన్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అందుకే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మాగాంధీ ఆలోచన లకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడం వంటి గొప్ప లక్ష్యాలతో ప్రవేశపెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆరోపించారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువలపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదని ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశల వారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతున్నదని పేర్కొన్నారు. చట్టం ప్రకారం ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి వంద రోజుల ఉపాధి కల్పించాల్సి ఉన్నప్పటికీ, బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏ ఏడాదిలోనూ 42 రోజుల కన్నా ఎక్కువ పని దినాలు కల్పించలేదని ఆరో పించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులతో, బాధ్యతాయు తంగా కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకు పల్లి నిర్మల, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి దాసరి వరహాలు, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి కె.మల్లికార్జున్, సొటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

విద్యార్థులకు కెరియర్‌పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-కారంపూడి : విద్యార్థులకు భవిష్యత్తులో కెరియర్‌పై స్పష్టమైన అవగాహన ఉండటం అత్యంత అవసరమని బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ శేషి రెడ్డి అన్నారు. పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల భవిష్యత్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తాము ఎంచుకున్న వృత్తులకు అనుగుణంగా వేషధారణ ధరించి, ఆయా వృత్తుల ధర్మం, ప్రాముఖ్యతపై వివరించారు. వారు స్వయంగా తయారు చేసిన చార్ట్స్‌ను ప్రదర్శిస్తూ, తోటి విద్యార్థినీ విద్యార్థులకు వివిధ కెరియర్ అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులందరూ అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ జి.వంశీ కుమార్, జి.శ్రీను బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు మాన్ సింగ్ నాయక్‌కు ప్రత్యేక ఆహ్వానం

విశాలాంధ్ర-కారంపూడి : స్థానిక మండల కేంద్రమైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కారంపూడి మెయిన్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త, కవి, గేయ రచయిత బి.మాన్ సింగ్ నాయక్‌కు ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రత్యేక ప్రతినిధిగా హాజరుకావాలని ప్రపంచ తెలుగు కవుల సంఘం అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాన్ సింగ్ నాయక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లమ్మతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది సోమవారం అభినందించారు. మండల విద్యాశాఖ అధికారులు అనిల్ కుమార్, రవి కుమార్, సంఘ నాయకులు, సభ్యులు, భాషాభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ నేత పిన్నబోయిన వెంకటేశ్వర్లు మృతి

విశాలాంధ్ర - బొల్లాపల్లి : సీపీఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ పిన్నబోయిన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుంటూరు జనరల్ హాస్పిటల్ చికిత్స పొందుతూ అకస్మాత్తుగా మృతి చెందటం బాధించిందని అన్నారు. పార్టీ ఆశయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి పేద ప్రజల శ్రమజీవుల బడుగు బలహీన వర్గాల రైతాంగ సమస్యలపై ఆయన నిరంతరం పోరాడారని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ పిన్నిబోయిన వెంకటేశ్వర్లు ఆకస్మిక మరణం కలచివేసిందన్నారు. పార్టీ ఆశయాల కోసం నిరంతరం పోరు బాటలో పయనిస్తూ ఎర్ర జెండా నీడలో నిరంతరం శ్రమజీవుల కష్టజీవుల దళిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారన్నారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సంద్రపాటి సైదా పటాన్ లాల్ ఖాన్ షేక్ కిషోర్ రాయబారం వందనం, షేక్ మస్తాన్ రైతు సంఘం, నాయకులు దేవళ్ళ శ్రీను, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, జి.గురు నాథం, దాసరి మల్లికార్జున రావు, పెట్టమడుసు నాగేశ్వరరావు, మేడపి మాజీ సర్పంచి శేషగిరి షేక్ ఖాసిం, చిన్నరామయ్య తదితరులు ఉన్నారు.

మంత్రితో ఎమ్మెల్యే యరపతినేని భేటీ

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల మున్సిపాల్టీల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను ఎమ్మెల్యే యరపతినేని కోరారు. ఏపీ సెక్రటేరియట్లో సోమవారం మంత్రి నారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మున్సిపాలిటీలలో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణంకు నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మెమోరాండం అందజేశారు. పిడుగురాళ్లలో నూతనంగా నిర్మించిన పురపాలక భవనాన్ని జనవరి 9న ప్రారంభోత్సవానికి సిద్ధం చేసినట్లు, ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని యరపతినేని ఆహ్వానించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు పై సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ పిడుగురాళ్ల పురపాలక సంఘ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి తప్పక వస్తానని హామీ ఇచ్చినట్లు యరపతినేని తెలిపారు.

బ్లాక్ డే ప్రకటించాలి..

విశాలాంధ్ర-గురజాల: గురజాల చరిత్రలో ఈరోజు బ్లాక్ డేగా పరిగణించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి యనమల మురళీధర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పథంలో గురజాల జంగమేశ్వర గ్రామాన్ని వైసీపీ ప్రభుత్వంలో కలిపి అభివృద్ధి పథంలో నడుస్తుంటే కూటమి ప్రభుత్వం వచ్చి అభివృద్ధి వద్దు అంటూ గ్రామాన్ని విడదీయాలని కౌన్సిలర్లను ప్రలోభాలు పెట్టి వారిపై అక్రమ కేసులు పెడతామంటూ పోలీసు వారు మా కౌన్సిలర్లను బెదిరిస్తున్నారని వాపోయారు గురజాల 300 సంవత్సరాల క్రితం జంగమహేశ్వరం గురజాల కలిసి ఉన్నాయని తరువాత విడిపోయాయని వాటిని వైసీపీ ప్రభుత్వంలో నగర పంచాయతీగా గుర్తించామని ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని వారి సొంత లాభాలకు చేకూర్చేందుకు జంగమేశ్వర గ్రామాన్ని విడగొట్టారని మండిపడ్డారు.

యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన మెగా జాబ్ మేళాకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ రాష్ట్రానికి గొప్ప పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ 13 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారన్నారు. తద్వారా రాష్ట్రంలో 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలిపారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నాడు జగన్ రెడ్డి యువతను మభ్యపెట్టి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా దగా చేశారన్నారు. అందుకే వైసిపికి యువత తగిన విధంగా బుద్ధి చెప్పారని ఆయన ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకువచ్చి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఎన్నికల ముందు యువతకిచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీని ఇచ్చి 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం నియామకం చేసిందన్నారు. యువత పట్ల సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయన నిరంతర శ్రామికుడిలా పనిచేస్తున్నారని అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజి రావు మాట్లాడుతూ ఈ జాబ్ డ్రైవ్‌కు 34 కంపెనీలు హాజరు కాగా 1452 మంది హాజరయ్యారని, 445 మంది ఏంపిక అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా, నిశ్శంకర శ్రీనివాస రావు, బొంకూరి రోశయ్య, పీవీ సురేష్ బాబు, పత్తి పూర్ణ, షమీమ్ ఖాన్, జానీ పాల్గొన్నారు.

ఈ ఆటో ప్రారంభం..

విశాలాంధ్ర - దాచేపల్లి : నిస్వచ్ఛేంద్ర కార్పొరేషన్ అందించిన ఈ ఆటోను ముత్యాలంపాడు గ్రామంలో సోమవారం అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఎంపీడీఓ ఉల్లంగుల వెంఖటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓలు గీతా లలిత కుమారి, భీమవరపు సాంబిరెడ్డి.. సచివాలయ అధికారులు, ఉద్యోగులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

సర్వేయర్ చల్లా శ్రీనివాసరావు బాధ్యతలు

విశాలాంధ్ర- మాచర్ల : మండల సర్వేయర్‌గా చల్లా శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా తహశీల్దార్ బి.కిరణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అచ్చంపేట సర్వేయర్‌గా పనిచేస్తూ ఆయన మాచర్లకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్.సాల్మన్ రాజు బదిలీపై దాచేపల్లి వెళ్లినట్లు సమాచారం. డైరెక్టర్ ఆఫ్ సర్వే, సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఉత్తర్వుల మేరకు సి.హెచ్. శ్రీనివాస రావు మాచర్ల మండల సర్వేయర్‌గా విధులకు హాజరైనట్లు తహశీల్దార్ తెలిపారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో గణిత దినోత్సవం

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు, క్విజ్, రంగోలి పోటీలు, స్పెల్లింగ్ వేదిక్ మాథ్స్ పోటీలు, ఫన్ మాథ్స్ గేమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. విజయం సాధించిన వారికి మెమెంటోలు, మెడల్స్, సర్టిఫికేట్స్ అందజేశారు. ప్రిన్సిపల్ అయ్యప్పరెడ్డి హరిణి గణిత దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ హరిణి గణితం (మాథ్స్) అనేది మన జీవితంలో ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. కార్యక్రమంలో డీన్ అనిల్ కుమార్, తోట శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం...

విశాలాంధ్ర-రెంటచింతల: మాలాధారులకు రెంటచింతలలో 20 ఏళ్లుగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. ఈ ఏడాది 37 రోజులుగా కొనసాగిస్తున్న అన్నదానం ఏర్పాటు చేసిన ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రజలలో ఆధ్యాత్మిక ఆలోచనను పెంపొందించేదుకు ఎటువంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. నిత్యం హోమాలు, అభిషేకాలు, భజనలు కొనసాగాలని అకాంక్షించారు. వీరి వెంట ఈఓ రామిరెడ్డి, నిర్వహిణులు వెన్నావెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు పలువురు పెద్దలున్నారు

వేడుకలలో డీజే నిషేధం

విశాలాంధ్ర - వినుకొండ : మజిలిసుల్ ఉలమా మరియు ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో సోమవారం వినుకొండ నియోజకవర్గ ముస్లిం సోదరులకు ముస్లిం మత పెద్దలు కొన్ని సూచనలు చేశారు. జనవరి 1నుంచి ఎటువంటి శుభకార్యాలలో మంగ్ని, నిఖా, వలిమా వంటి కార్యక్రమాలలో ఇస్లాం మతానికి విరుద్ధమైన బ్యాండ్, వాయిద్యాలు మరియు డీజే, స్పీకర్లలో పాటలు, మ్యూజిక్ వంటి పాట కచేరీలను నిషేధించారన్నారు. కావున ప్రతి ఒక్క ముస్లిం సోదరులు దీనిని గమనించలన్నారు. ఎవరైనా ఈ షరతులను ఉల్లంఘిస్తే నిఖా జరిపించరన్నారు. అనంతరం వినుకొండ మజిలిసుల్ ఉలమా, ముస్లిం మత పెద్దలు తీసుకొను చర్యలకు పూర్తిగా మీరే బాధ్యులు అవుతారన్నారు.

30న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ : విఠంరాజు పల్లి గ్రామంలోని వీరపనేని నగర్ లో నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహావిష్కరణ ఈనెల 30వ తేదీన జరుగుతున్నట్లు కమిటీ నిర్వాహకులు పల్లపు పున్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆవిష్కరణకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, సభాధ్యక్షులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొంటారని, ఈ విగ్రహ ఆవిష్కరణకు నియోజకవర్గ ప్రజలతో పాటు ఎన్టీఆర్, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పేదల వైద్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర - వినుకొండ : పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. సోమవారం కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 1334 మంది లబ్ధిదారులకు 9.15 కోట్లు సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కులు అందజేయటం జరిగిందన్నారు. ఆరుగురికి అత్యవసర వైద్యం నిమిత్తం ఎల్‌ఓసిలు ఇవ్వడం, 42 మందికి 28.30 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేయటం సంతోషకరమన్నారు. పేదలకు కార్పోరేట్ వైద్యం ఉచితంగా అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు తగిన ఆలోచనలు చేస్తున్నాడని అన్నారు. మెడికల్ కాలేజీల కొనసాగింపులో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. రాజకీయ స్వార్థం కోసం వైసిపి నిరాధారణమైన విమర్శలు తగవన్నారు. జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఏపి ఇరిగేషన్ డెవలప్మెంట్ సభ్యులు పెమ్మసాని నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ షకీలా దస్తగిరి, టిడిపి పట్టణ, రూరల్ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, కర్నాటి వెంకటరెడ్డి, పత్తి పూర్ణ, పివి సురేష్ బాబు, ఆర్ వీరాంజనేయరెడ్డి, ముత్తినేని కొండలు, నర్రా కిషోర్, జనసేన జిల్లా నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రూ.5 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం

విశాలాంధ్ర- విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణ సమయం నుంచి అభివృద్ధికి నోచుకోని విజయపురిసౌత్‌లోని మత్యకారుల సాగర్ క్యాంపు కాలనీలో మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కృషితో రూ.2.6 కోట్లతో నూతన సీసీ రహదారులను నిర్మించారు. సుమారు 2.5 కీమీ మేర మత్యకారుల కాలనీ రహదారుల నిర్మాణంతో పాటు ఎయిర్ స్ట్రిప్,కుడి కాలువ బయ్యారం రహదారిని రూ.2.4 కోట్లతో చేపట్టిన నిర్మాణం పూర్తి అయింది. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా నూతన రహదారులను ప్రారంభించనున్నారు. త్వరలో మత్యకారుల కాలనీ లో డ్రెయిన్ లు,ఇంటింటికీ తాగునీటి కుళాయిలు, విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు. కాలనీలో నూతన సీసీ రహదారులను నిర్మించడంతో స్థానిక మత్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

విశాలాంధ్ర- పెదకూరపాడు: సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. కార్యాలయంలో మండలంలోని బాధితులకు చెక్కుల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చే వాగ్దానం నెరవేరుస్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి కూటమినేతలు మల్లెల మోహన్‌రావు, మక్కిన సాగర్, మల్లెల నరసయ్య, శివయ్య ,మల్లెల మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

మిరపలో సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : మిరప పంటలో సమగ్ర పోషక యాజమాన్య, సమగ్ర సస్య రక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని జలకల్లు, పండిటివరపాలెం గ్రామాలలో సోమవారం జరిగిన కార్యక్రమానికి జంగమేశ్వరపురం అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ వి.సైదా నాయక్ హాజరయ్యారు. మిరపలో రసం పీల్చే నల్ల తామర పురుగు, తెల్ల దోమ, నల్లి, పేను బంక నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నల్ల తామర పురుగు నష్టపరిచే విధానం తల్లి పిల్ల పురుగులు ఆకు అడుగుభాగాన గుంపులుగా చేరి రసం పిలిచి నష్టాన్ని కలుగజేస్తాయన్నారు. ఆకుమచ్చ తెగులు కనిపిస్తే 1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపిన ద్రావణాన్ని పిచికారి చేసి తెగుళ్లను అరికట్టాలన్నారు. మండల ఉద్యావనాధికారి అంజలి మాట్లాడుతూ మిరపలో రసం పీల్చు పురుగు తాకిడిపై నిఘా ఉంచి వైరస్ తెగుళ్ల పంట ఆశించకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు వంశీ, అరుణ స్వరూప, సాగర్ బాబు, ప్రభాకర్ రెడ్డి, రాజు మరియు గ్రామ రైతులు నర్రా సాంబశివరావు, రొక్కం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయి వికాస్‌లో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: జాతీయ గణిత దినోత్సవాన్ని పట్టణంలోని సాయి వికాస్ స్కూల్‌లో సోమవారం వినూత్నంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు 150 ప్రాజెక్టులను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైకుంఠపాళి విద్యార్థుల తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలతో కలసి వైకుంఠపాళి ఆడి సందడి చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే విధంగా ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే మరియు ప్రేరేపించే ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు పాఠశాల డైరెక్టర్ ఎస్. వీరస్వామి, ప్రిన్సిపాల్ ఇ. శ్రీకాంత్, ఏ. వో. సుభాని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించిన ఎంపీ

విశాలాంధ్ర - వినుకొండ : ఇటీవల నూతనంగా ప్రారంభించిన సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నా మణికంత సురేష్ కిడ్నీ మరియు సంబంధిత స్పెషలిస్ట్ అలాగే డాక్టర్ మృదుల తేజస్వి మరియు ప్రసూతి వైద్య నిపుణులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది వినుకొండ వైద్య రంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రారంభం అన్నారు. ఇటువంటి సౌకర్యాలు పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉండేవి, ఇప్పుడు ఇలా వినుకొండ లాంటి ప్రాంతానికి కూడా రావడం శుభ పరిణామం అన్నారు.. కిడ్నీలో రాళ్లకి లేజర్ ఆపరేషన్లు, లాప్రోస్కోపీ ఆపరేషన్లు, స్త్రీల విభాగంలోని కాన్పులు, ఇన్ఫాటిలిటి విభాగంలో పిల్లలు లేని వారికి ఎక్కడో పెద్ద పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే ఈ సదావకాశాన్ని ఈ హాస్పిటల్ నందు వినుకొండ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అన్నా రామ కోటయ్య, అచ్యుత రామ సుబ్బారావు, మేడం రమేష్ పెంద్యాల సురేష్ బాబు, ప్రకాష్, చందోలు, మల్లికార్జున, గుడిపాటి నారాయణ పాల్గొని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు కృతజ్ఞతలు తెలిపారు.

కృషి, పట్టుదలతో ప్రయోజకులవుతారు..

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఒక భారతీయుడు గణిత శాస్త్రజ్ఞుడు సంఖ్యా సిద్ధాంతంలో సుప్రసిద్ధుడు శ్రీనివాస రామానుజ అని శ్రీ వివేకానంద విద్యానికేతన్ ప్రిన్సిపాల్ శిరీష అన్నారు. సోమవారం సుమారు 200 మంది విద్యార్థులతో గణిత శాస్త్ర ఎగ్జిబిషను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేసిన వ్యక్తి రామానుజమని ఆమె అన్నారు.
విద్యార్థులు కృషి పట్టుదలతో ఎన్నో ప్రయోగాలు చేసి ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారన్నారు. ఈ ఎగ్జిబిషన్ తయారీకి సహకరించిన గణిత ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అంటే ఆటపాటలతో పాటు జ్ఞానం,విజ్ఞానం, గణితం, నేర్చుకొని విద్యారంగంలో గొప్పగా ఎదగాలన్నారు. కృషి పట్టుదల ఉంటే మీలో ప్రతి ఒక్కరూ రామానుజమే అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు తులసి కావ్య పద్మ నాగరాజు త్రివేణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ నాగేశ్వరరావు జనార్ధనలు పాల్గొన్నారు.

కళాకారులకు సత్కారం

విశాలాంధ్ర -సత్తెనపల్లి: సత్తెనపల్లి కళాకారులు ముగ్గురికిసరిగమ పాడుతా హాయిగా రాష్ట్రస్థాయి పాటలు పోటీల సందర్భంగా మంగళవారం సత్కరించారు.ఆకివీడు లో జరిగిన కార్యక్రమం లో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సత్తెనపల్లి చైతన్య కళా స్రవంతి ప్రధాన కార్యదర్శి గుండవరపు అమర్ నాథ్ సరిగమ పురస్కారాన్ని అందచేశారు. చైతన్య కళా స్రవంతి ఉపాధ్యక్షులు గంతా శ్రీనివాస్ కు సహాయ కార్యదర్శి కల్లూరి నాగ బ్రహ్మాచారి కి సత్కారించారు. కార్యక్రమంలో బుద్దాల వెంకట రామారావు సరిగమ కళాపరిషత్ ఆకివీడు వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. కోటేశ్వరరావు కళా సంస్థ కార్యవర్గం పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీపీఐ : మునుగోటి

విశాలాంధ్ర-అచ్చంపేట: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీపీఐ అని ఆ పార్టీ పెద కూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునుగోటీ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో మండల శాఖ ఆధ్వర్యంలో ఆది వారం సీపీఐ శత వసంత వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా మాదిపాడు రోడ్లో శివాలయం సెంటర్లో సిపిఐ జెండాను నాయకులు సంపంగుల ఏడుకొండలు ఎగరవేశారు. సిపిఐ జిందాబాద్ అంటూ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ దేశ చరిత్రలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని సంపూర్ణ స్వతంత్రం కోసం ఉద్యమించిన పార్టీ అన్నారు. కార్మిక కర్షకుల సమస్యలపై ఉద్యమించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేసిందన్నారు. దున్నే వాడికి భూమి అని నినాదంతో పేద బడుగు వర్గాల ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీలో సిపిఐ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరిగిన ఉద్యమాలలో ఎందరో సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రాణాలు అర్పించాలని గుర్తు చేశారు. కోసూరు మండల సిపిఐ కార్యదర్శి, అచ్చంపేట మండల సిపిఐ కార్యదర్శి పాల్గొని ఆనాటి నుండి ఈనాటి వరకు అధికారంలో ఉన్న లేకపోయినా సిపిఐ ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం సిపిఐ నాయకులు సంపంగుల ఏడుకొండలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిపాడు సిపిఐ కార్యదర్శి సుభాని కోటేశ్వరరావు, నరసింహారావు, ఎస్కే బుడే, యాదగిరి సత్య, డి శ్రీను, జన్నుపాల కోటేశ్వరరావు, ఉన్నయ్య ప్రసాద్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నూకారావు, నరసయ్య, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర సంరక్షణలో ఆక్యులో ప్లాస్టీ & ఫేషియల్ కీలకపాత్ర

విశాలాంధ్ర-విజయవాడ: నేత్ర వైద్య చికిత్సలో ఆక్యులోప్లాస్టీ అనేది ప్రత్యేకమైన విధానమని, నేత్ర సంరక్షణలో ఆక్యులోప్లాస్టీ & ఫేషియల్ కీలక పాత్ర పోషిస్తుందని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్ వీపీఈఐ) వైద్యులు, విజయవాడ క్యాంపస్ హెడ్ మరియు కన్సల్టెంట్ ఆక్యులోప్లాస్టి సర్జన్ డాక్టర్ అనసూయ గంగూలీ కపూర్ తెలిపారు. ఈ మేరకు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో సోమవారం ఆక్యులోప్లాస్టీ & ఫేషియల్ చికిత్స పై జరిగిన వర్క్ షాప్ లో ఆమె మాట్లాడుతూ కంటి రెప్పల లో సంభవించు లోపాలు, కంటి నుంచి నీరు కారటం, కంటి పరిసరాలలోని లోపాలు, దృష్టి పని తీరు మరియు కంటి రూపాన్ని సవరించుటలో ఆక్యులోప్లాస్టి చికిత్స కీలక పాత్రను పోషిస్తుందన్నారు. ఆక్యులోప్లాస్టి కంటి భాగాల నిర్మాణంలోను మరియు కంటి దృశ్య శాస్త్రంలోనూ సంపూర?మైన అవగాహన కలిగి ఉంటుందని, ఆక్యులోప్లాస్టి మరియు ఫేసియల్ రెండును చికిత్సలో అనుసంధానత కలిగి కంటి లోపాలను సవరిస్తుందన్నారు. ఇటీవల కాలంలో అనేక మంది కనురెప్పలు వాలిపోతున్నాయని, కళ్ళ వెంట నీరు కారుతున్నాదని, పెరియోక్యులర్ వృద్ధాప్య సమస్యలు మరియు కళ్ళ చుట్టూ వలయాలు ఏర్పడటం వంటి పలురకాల

సమస్యలతో నేత్ర వైద్యులను సంప్రదిస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఇవి కేవలం కాస్మెటిక్ సమస్యలు మాత్రమే కాదని, వీటి వలన దృష్టి లోపం, రెప్పలు ఆర్పుటలో ఇబ్బందులు మరియు నేత్ర బాహ్య సౌందర్యం నకు ఆకంకం కలుగవచ్చునన్నారు. కంటికి సంబంధించి ఎలాటి సమస్యను ఉపేక్షించ కూడదు అన్నారు. అది చిన్న లోపమైన కంటి పైన పెద్ద ప్రభావం చూప వచ్చును. అందువలన కంటి దృష్టిని మరియు కంటి పరిసరాలను సంరక్షించుటకు అవసరమైన ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.

కను రెప్పల లోపాలను, ప్టోసిస్, లాక్రిమల్ డిజార్డర్స్, కంటి గాయాలు, ట్యూమర్ వంటి వాటిని ఆక్యులోప్లాస్టి సర్జరీ ద్వారా నివారించ వచ్చును. అంతేకాకుండా వృద్ధాప్యం కారణంగా కంటి చుట్టూ ఏర్పడే వృద్ధాప్యపు చాయలను కూడ బొటోలినమ్ టాక్సిన్ ఇంజక్షన్లు మరియు డెర్మల్ ఫిల్లర్ సహాయంతో పరిష్కరించ వచ్చును. ఈ చికిత్సలు కంటి సహజత్వానికి ఆటంకం కలుగకుండా సంరక్షించుటకు సహాయపడతాయని చెప్పారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్ వీ పీఈఐ) లో ఆక్యులోప్లాస్టి చికిత్స అందుబాటులో ఉందని చెప్పారు.

సీఎంపై వేసిన కేసులు హైకోర్టులో న్యాయం జరగకపోతే సుప్రీంకు వెళ్తాం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సనాతన ధర్మం పేరుతో క్రిస్టియన్, ముస్లింలను ద్రోహులుగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చూపిస్తున్నారని జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏసీబీ కోర్టు లో సీఎం పైన పెట్టిన కేసులు ఏవిధమైన తప్పులు చేయలేదని ఏపీ సీఐడీ ఉత్తర్వులు జారీ చేసిందని 100 కోట్ల లూటీ చేసిన సీఎం చంద్రబాబు కు ఏపీ సీఐడీ క్లీన్ చీట్ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు.సీఎం అవినీతి చేయకపోతే హడావిడి గా పోలీసులు కేసులు ఏలా క్లోస్ చేస్తారన్నారు.తప్పు చేయకపోతే ఆన్‌లైన్ లో పబ్లిక్ ముందు పోలీసులు చార్జిషీట్ పెట్టండి అన్నారు.సీఎం అనుమతి లేనిది డాక్యుమెంట్స్ ఇవ్వనని ఎసిబి చెబుతుందన్నారు.లోకేష్ హోమ్ మినిస్టర్ కేసులు ఎత్తి వేయండి అనీ పబ్లిక్‌గా లేక రాస్తున్నారు.సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలని మోసం చేస్తుందన్నారు.యోగి ఆదిత్యనాథ్ ట్రీట్ మెంట్ రౌడీ షీటర్లకు ఇవ్వాలి అని పవన్‌కళ్యాణ్ అంటున్నారు.కాని రౌడీ లని ప్రోత్సహిస్తున్నదే పవన్ అన్నారు.క్రిస్టియన్, ముస్లిం లు ఓట్లు వేస్తేనే వీళ్ళ గెలిచారన్నారు.పవన్ ఫాన్స్, జనసేన కార్యకర్తలు ఉన్మాదులు అన్నారు. పవన్ అక్రమంగా సంపాదిస్తున్న వాటిపైన త్వరలో ఆధారాలతో ప్రజల ముందు పెడతామన్నారు.కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకు రాని చేతకాని ప్రభుత్వం 23 ఎంపీ ల తో రాష్ట్రానికి తీసుకు వచ్చిన నిధులెన్నో చెప్పాలని డిమాండ్ చేశారు.యువత ఉపాధి హామీ లను గంగలో కలిపింది ఈ కూటమి ప్రభుత్వం పవన్‌కి వచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారు తప్పా..అధికారం లో కీ వచ్చిన తర్వాత ప్రజలకు ఏం చేశారు అని ప్రశ్నించారు. ఎంపీ కేశినేని చిన్న అక్రమాలు చేస్తుంటే ఏం చేస్తున్నారు.సాక్ష్యాలు కావాలంటే టీడీపీ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకోవాలి అని సూచించారు. రాష్ట్ర అటవీ భూములు కూటమి నాయకులే ఆక్రమణ చేస్తుంటే ఏం చేస్తున్నాంరు.నంద్యాల జిల్లా లో రాంకో సిమెంట్ కంపెనీ నిర్మాణానికి పర్మిషన్ లేదు 2వేల ఎకరాలు ఆక్రమించారు.విశాఖపట్నంలో రెండు నోటాల్ హోటల్స్ ను 28 ఫ్లోర్లు నిర్మించినారు. వాటికి రెండు ఫ్లోర్లకు మించి కట్టడానికి పర్మిషన్ లేదు.పిఠాపురంలో అధికారంలోకి వచ్చినాక ఎన్ని రోడ్లు వేయలేదు, ఎస్సీ ఎస్టీలకు ఉపాధి లేదు.2024 ముందు పవన్ మాట్లాడిన మాటలకు విలువ లేదు. డిప్యూటీ సీఎం అయిన తర్వాత మాట్లాడిన ప్రతి మాటకు విలువ ఉంటుంది. సీఎంపై వేసిన కేసులు హైకోర్టులో న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టుకు వెళతాను అన్నారు.

41 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యులతో కలుసుకున్న నున్న హైస్కూల్ 1983-84 టెన్త్ బ్యాచ్

- ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ నూతనంగా కల్పించిన మౌలిక సదుపాయాల పరిశీలన
- పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది నుంచి టాలెంట్ టెస్ట్ నిర్వహించాలని నిర్ణయం
- ఇద్దరు పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వనున్నట్లు ప్రకటన

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ గ్రామీణ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-84 తరగతి 10వ బ్యాచ్ ఆదివారం నున్నలోని మామిడి తోటలో గొప్ప పునకలయికను జరుపుకుంది, ఇది వారి పాఠశాల రోజుల నుండి 41 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 75 మందికి పైగా పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, వారి జ్ఞాపకాలు, జీవిత అనుభవాలు మరియు వారి పాఠశాల సంవత్సరాల నుండి నేటి వరకు ప్రయాణాన్ని పంచుకున్నారు. పాఠశాల సందర్శనతో వారి పునకలయిక ప్రారంభమైంది, అక్కడ పూర్వ విద్యార్థులు క్యాంపస్‌లో పర్యటించి, 10వ తరగతి విద్యార్థుల అనేక బ్యాచ్‌లు అందించిన కొత్తగా మెరుగుపరచబడిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అందంగా ప్రతిష్టించబడిన శ్రీ సరస్వతి దేవి విగ్రహం పట్ల వారు ప్రత్యేక ప్రశంసలు వ్యక్తం చేశారు, తరగతి గదులు, గ్రంథాలయాలు, ఆట స్థలం, ఆధునిక అభ్యాసంపై దృష్టి సారించిన మెరుగుదలలను ప్రశంసించారు. దశాబ్దాలుగా పెరిగిన పాత చెట్ల కింద పూర్వ విద్యార్థులు కూడా ఛాయాచిత్రాలకు పోజులిచ్చారు, ఇది వారి పాఠశాల రోజుల వాతావరణాన్ని తిరిగి గుర్తుచేసుకుంది. తరువాత, సమావేశం సమీపంలోని మామిడి తోటకు మారింది, అక్కడ ఒక పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతి పూర్వ విద్యార్థి తమ వృత్తి, కుటుంబం మరియు వ్యక్తిగత మైలురాళ్ల గురించి వివరాలను పంచుకున్నారు, పాత స్నేహాలను తిరిగి పునరుజ్జీవింపజేశారు. ఈ బృందం అలలలో కూడా పాల్గొంది, పాటలు పాడింది మరియు వారి బాల్య జ్ఞాపకాల్ని తిరిగి చూసింది, ఆ రోజును గత మరియు వర్తమాన ఆనందకరమైన వేడుకగా మార్చింది. కోర్ ఆర్గనైజింగ్ కమిటీ - జి శ్రీనివాస్ రెడ్డి, టి వెంకటేశ్వరరావు (టీచర్), కె శ్రీనివాస్ రెడ్డి, జి రాజశేఖర్ రెడ్డి, కె శ్రీధర్, ఎ మాధవి లత, మరియు మాదల రాజా - పాల్గొన్న వారందరికీ జ్ఞాపికలు, గిఫ్ట్ ప్యాకెట్లు మరియు స్నేహితో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్ కాఫీ టేబుల్ పుస్తకాన్ని అందజేశారు. పూర్వ విద్యార్థులు అక్కడ మొత్తం రోజు వారి పునకలయికను జరుపుకున్నారు. ప్రతిభకు ప్రతిఫలం ఇవ్వడానికి, వచ్చే ఏడాది నుండి 10వ తరగతి విద్యార్థులకు వార్షిక ప్రతిభ పరీక్షను నిర్వహిస్తామని 1983-84 బ్యాచ్ వారు ప్రకటించారు. దీని ద్వారా ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు అవార్డులు మరియు ఇద్దరు అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తామని, ప్రస్తుత విద్యార్థులలో విద్యా విధి పట్ల మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ పునకలయికను పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రశంసించారు, ఇది జ్ఞాపకాలను పెంపొందించడం, బంధాలను బలోపేతం చేయడం మరియు పాఠశాల భవిష్యత్తుకు అర్థవంతమైన సహకారాన్ని ప్రారంభించడం పట్ల ప్రశంసించారు.

మంచిని బోధించే పండుగలు విద్యార్థులందరూ గ్రహించాలి: డైరెక్టర్ పరసా భారతి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మంచిని బోధించే పండుగలు విద్యార్థులందరూ గ్రహించి సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని తార అమలేశ్వరి ఇంగ్లీషుమీడియం హైస్కూల్ డైరెక్టర్ పరసా భారతి అన్నారు .మండల పరిధిలోని ములపర్రు గ్రామంలో తార అమలేశ్వరి ఇంగ్లీషుమీడియం హైస్కూల్ ఆవరణలో సోమవారం డైరెక్టర్ పరసా భారతి అధ్వర్యంలో సెమిక్రిస్మస్ వేడుకలను విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా "యేసయ్య జననం" నాటకాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు వివిధ క్రిస్మస్ గీతాలు మరియు డాన్స్ లతో అందరిని అలరించారు.క్రిస్మస్ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కొందరు విద్యార్థులు క్రిస్మస్ తాతయ్య,ఏంజెల్ వేషధారణలతో అందరిని అలరించారు. హ్యాపీ హ్యాపీ క్రిస్మస్, మేరి మేరి క్రిస్మస్ అని విద్యార్థులు ఆలపిస్తున్నారు క్యారోల్స్ మరియు క్యాండిల్ లైట్స్ వెలుగులో వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ పరసా భారతి కుటుంబరావు,ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పరసా భారతి కుటుంబరావు మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ఎవరు ఎవరిని ద్వేషించకుండా, తోటి వారికి సహాయపడటం వంటి లక్షణాలు అందరూ కలిగి ఉండాలని, మన పండుగలు బోధించే మంచిని విద్యార్థులందరూ గ్రహించాలి అనే ముఖ్య ఉద్దేశ్యంతో స్కూల్ లో అన్ని పండుగలను జరుపుకుంటున్నామని తెలిపారు.

విద్యార్థులు గణిత శస్త్ర ప్రావీణ్యంలో ప్రతిభ చూపాలి : కొమ్మారెడ్డి కిషోర్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్యార్థులు గణిత శస్త్ర ప్రావీణ్యంలో మెరుగైన ప్రతిభను కనబరచి నిత్యజీవితంలో గణితం యొక్క ప్రాధాన్యతను పెంచుకోవాలని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు .సోమవారము కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణలో ప్రపంచంలోనే గొప్ప గణితశాస్త్రవేత్త "శ్రీనివాస రామానుజన్" గారి పుట్టినరోజు ను పురస్కరించుకుని మ్యాథ్స్ డే ను మ్యాథ్స్ ఉపాధ్యాయులు మరియు స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ "శ్రీనివాస రామానుజన్" గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన మ్యాథ్స్ ఎక్స్పో లో విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల 500 పైగా మ్యాథ్స్ మోడల్స్ ను ప్రదర్శించి వివరించారు. కొందరు విద్యార్థులు గణిత శాస్త్ర వేత్తల వేషధారణలతో అలరించారు.కొమ్మారెడ్డి కిషోర్ గారు విద్యార్థులు తయారు చేసిన మోడల్స్ ను పరిశీలించి, వాటికి సంబందించిన ప్రశ్నలను అడుగుతూ వారిలో ఉత్సాహాన్ని కలిగించారు. ఈ సందర్భంగా కిషోర్ గారు మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం యొక్క ప్రాధాన్యతను ఉదాహరణలతో వివరించారు. విద్యార్థుల్లో గణితం పై ఆసక్తిని పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ నెల మొదటి వారం నుండి విద్యార్థులు వివిధ రకాల మ్యాథ్స్ ఫార్ములాలను ఉదయం స్కూల్ అసెంబ్లీ నందు చెబుతూ అందరికి మ్యాథ్స్ పై మక్కువను కలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మ్యాథ్స్ క్విజ్ పోటీలు, టాలెంట్ టెస్ట్ లు, టేబుల్స్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన 500 పైగా మ్యాథ్స్ మోడల్స్ నుండి 50 మోడల్స్ ను బెస్ట్ మోడల్స్ గా ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. అలాగే మ్యాథ్స్ క్విజ్ పోటీలు, టాలెంట్ టెస్ట్ లు, టేబుల్స్ పోటీలలో గెలుపొందిన 221 మంది విద్యార్థులకు కూడా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇంతటి అత్యద్భుతంగా మ్యాథ్స్ ఎక్స్పో ను నిర్వహించడంలో సహాయ సహకారాలు అందించి విద్యార్థులను ప్రోత్సహించిన మ్యాథ్స్ ఉపాధ్యాయులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమాలలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్,స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె.యస్.వి.జి.శోభ,కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య ,డైరెక్టర్ %ఴ% వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి , స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.....

విద్యార్థుల సేవ దృక్పథం అభినందనీయం : కొమ్మారెడ్డి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్యతో పాటు విద్యార్థులు సేవ దృక్పథంతో ముందుకు వచ్చి పలువురికి సహాయసహకారాలు అందించడం ఆనందదాయకమని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు . పెడన 10 వ వార్డు,రాజక్ నగర్ కాలనీకిచెందిన విద్యార్థి బల్లిపర్రు హై స్కూల్ నందు 8 వ తరగతి చదువుతున్న బైలపాటి అంకమారావు కుమారుడు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విద్యార్థి బైలపాటి హార్షవర్ధన్ కు చికిత్స నిమిత్తం కొమ్మారెడ్డి ఇంగ్లీషుమీడియం హై స్కూల్ తరుపున 10,000 రూపాయలను సోమవారం అందించడం జరిగింది. ఈ రోజు మా స్కూల్ లో మ్యాథ్స్ డే సందర్భంగా నిర్వహించిన మ్యాథ్స్ ఎక్స్పో ను ఈ విద్యార్థి తో ప్రారంభించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే బ్లడ్ క్యాన్సర్ మహమ్మారి బారినపడడం చాలా బాధాకరమని, త్వరలోనే విద్యార్థి బైలపాటి హార్షవర్ధన్ ఈ వ్యాధి నుండి కోలుకోవాలని, జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

నిబద్ధతతో అర్జీలు పరిష్కరించండి

విశాలాంధ్ర-విజయవాడ: పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సకాలంలో నిబద్ధతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇళ్లు, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఉపాధి కల్పన, రెవెన్యూ సేవలు తదితరాలకు సంబంధించి మొత్తం 229 అర్జీలు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో జాప్యానికి తావులేకుండా పరిష్కరించాలన్నారు. జీవీఎం ముఖ్యమంత్రి కలెక్టర్ల సదస్సులో విలువైన సూచనల మార్గం జరిగిందని. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, పేదరి శాంతియుత కార్యాచరణ, దస్త్రాల పరిష్కారం, హెర్ఫెక్ట్‌తో ముఖ్యాల కార్యక్రమం అమలు, సౌర విద్యుత్ పథకాల అమలు, పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు, వచ్చే మూడు సీజన్లకు ప్రణాళిక తదితరాలపై దిశానిర్దేశం చేశారన్నారు. . జీవీఎల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో జిల్లాకు సంబంధించి 100 ఎంవోయూలు కుదిరాయని వీటికి అనుగుణంగా పెట్టుబడిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-మైలవరం : భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన%శీ% సందర్భంగా భారత ప్రభుత్వం 2012 నుండి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది. అలాగే ఈ సంవత్సరం జె.యన్ .టి.యు, కాకినాడ 16-12-25 నుండి 22-12-25 వరకు "మ్యాథమెటిక్స్ వీక్" గా ప్రకటించారు. ఈ సందర్భంగా యల్.బి.ఆర్.సి.ఈ లో ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ విభాగం మ్యాథమెటిక్స్ అధ్యాపకులు నయకత్వంలో విద్యార్థిని, విద్యార్థులకు గణిత సంబంధిత పోటీలను నిర్వహించారు ధార్మిక - పోస్టర్ ప్రజంటేషన్ , లాజిక్ లెన్స్ - పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు గేట్ మ్యాథ్ క్విజ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పతనము ఇంజనీరింగ్ లో గణిత శాస్త్రం యొక్క ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.టి.సత్యనారాయణ,మ్యాథమెటిక్స్ అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా.డి విజయ్ కుమార్ కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు....

జడ్పీ ఉన్నత పాఠశాలలో ...

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రగూడెం, మైలవరం మండలంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు--%గణిత రంగానికి ఆయన చేసిన కృషి అనే అంశంపై వ్యాసరచన, ఎలకుషన్ పోటీలు నిర్వహించారు. అలాగే వివిధ గణిత అంశాలపై క్విజ్, టేబుల్ మెమరీ టెస్ట్, ఫోర్ ఆపరేషన్స్ స్పీడ్ టెస్ట్, చార్టులు మరియు వర్కింగ్ మోడల్స్ పోటీలు అన్ని తరగతుల విద్యార్థులకు నిర్వహించారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులను స్థానికులు మోర్ల వెంకట రోశాలు, గల్ల నాగేశ్వరరావు సౌజన్యంతో అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. సుమిత్రా దేవి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ఒక గొప్ప భారతీయ గణిత శాస్త్రవేత్త, ఆయన సిద్ధాంతాలు నేటికీ ఆధునిక గణిత పరిశోధనల్లో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. డిసెంబర్ 22ను ఆయన జ్ఞాపకార్థం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు వివరించారు.ముఖ్య అతిథి మోర్ల వెంకట రోశాలు మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణిత అంశాలపై నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గణిత ఉపాధ్యాయులు బి. సూర్య ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. సూర్య, ఎం. రవికుమార్, జి. రాఘవేంద్ర, టి. రమాదేవి, జి. రామకృష్ణ, వి. హర్ష నందిని తదితరులు పాల్గొన్నారు...

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ అడ్మిషన్లు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్)(హైదరాబాద్) అనేది స్వయంప్రతిపత్తి గల విద్యా సంస్థ ఇది ఫ్యాషన్ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన విద్య-శిక్షణను అందిస్తుంది 2026-27 విద్యా సం.కు అడ్మిషన్లు ఇప్పటికే జరుగుతున్నాయి ఆన్‌లైన్ దరఖాస్తుకు జనవరి 6వ తేదీ ఆఖరు అని త్వరగా దరఖాస్తులు చేసుకోవాలని కన్సల్టింగ్ డైరెక్టర్ జి.చిరంజీవి రెడ్డి తెలిపారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే కాకుండా మన దేశంలో ఫ్యాషన్ పరిశ్రమ ఎంతో వేగం పుంజుకుంటూ ఉందని వలన ఎంతో అభివృద్ధి చెందింది భవిష్యత్తులో కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.నిఫ్ట్ 1986లో భారత ప్రభుత్వం ద్వారా ఏర్పడిందని పార్లమెంట్ చట్టాల ప్రకారం డిగ్రీలు పొందుతున్నారన్నారు.గత38 సం.లుగా ప్రొఫెషనల్ కోర్సులు కొనసాగిస్తున్నామని ఈ సంస్థలో చదివిన విద్యార్థులు అత్యధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ విద్యా కోర్సులలో సృజనాత్మకత నిఫ్ట్‌కి మెప్పుమ అన్నారు. విద్యార్థుల అర్హతలను బట్టి 25 నుండి 75 శాతం వరకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సామాజిక-ఆర్థిక బలహీన వర్గాల వారు,వికలాంగులకు రిజర్వేషన్లు ఉంటాయన్నారు.చేతి వృత్తుల పక్కల పిల్లలకు ప్రత్యేక ప్రవేశ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థుల ప్రయోజనం కోసం నిఫ్ట్ డిజైన్,టెక్నాలజీ,మేనేజ్‌మెంట్‌లో యుజి & పీజీ కోర్సులను అందిస్తుందన్నారు.దుస్తుల డిజైన్,యాక్సెసరీ డిజైన్,కమ్యూనికేషన్ డిజైన్,నిట్‌వేర్ డిజైన్,టెక్స్‌టైల్ డిజైన్,ఫ్యాషన్ టెక్నాలజీ,ఫ్యాషన్ మేనేజ్‌మెంట్‌లో ఫ్యాషన్ కోర్సులు అన్నారు.వచ్చే ఏడాదిలో డిజైన్ కోర్సులకు 12 తరగతి అర్హతతో 4 సం.ల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు,ఫ్యాషన్‌డిజైన్‌లో బ్యాచిలర్స్,ఫ్యాషన్ కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ వంటి అనేకం ఉన్నాయన్నారు.విద్యార్థులు తమ ధరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే చేసుకోవాలని తెలిపారు.ఇతర వివరాలు కోసం ఈ రోజు ప్రతి నిధులు ఈనెల 23 నేడు (మంగళవారం) నగరంలోని లబ్బీపేటలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో మధ్యాహ్నం 2 నుండి 4 వరకు అందుబాటులో ఉంటారని వివరాలు స్వయంగా వచ్చి తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో జి.రాజేష్ కుమార్,ఎమ్.చంద్రశేఖర రాజు,పాల్గొన్నారు.

రాజ్యాధికార పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులుగా విజయకుమార్ గౌడ్

విశాలాంధ్ర-తాడేపల్లి : రాజ్యాధికార పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షునిగా అనుమోలు విజయకుమార్ గౌడ్‌ని నియమించటం జరిగిందని రాజ్యాధికార పార్టీ జాతీయ అధ్యక్షులు వి.జి.ఆర్.నారగోని అన్నారు. సోమవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా అనుమోలు విజయకుమార్ గౌడ్‌ని రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా ఈర్ల వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు బద్దేలను ప్రకటించడం జరిగిందని అన్నారు. జాతీయ ఉపాధ్యాక్షులుగా వీరంకి అయ్యన బాబుని ప్రకటించడం జరిగిందని, అదేవిధంగా యువజన సంఘం అధ్యక్షులుగా సతీష్ కుమార్ ప్రకటించడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేవలం కొన్ని కులాలు కొన్ని వర్గాలు మాత్రమే రాజ్యాధికారంలో భాగసామ్యాన్ని పొందుతున్నాయని మిగిలిన అసంఖ్యాకంగా ఉన్నటువంటి బీసీ కులాలలకు ఇతర కులాలకు రాజ్యాధికాంలో భాగస్వామ్యం లేకుండాపోతుందని అన్నారు. రాజకీయ న్యాయాన్ని అన్ని వర్గాలకు అన్ని కులాలకు విస్తరింపచేయాలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆయన్న, లుక్కా వెంకటేశ్వరరావు, గద్దె శ్రీనివాసల నాయుడు, బోయినపల్లి శ్రీదేవి, బొడ్డు జయచంద్ర, రాయల్ తిరుమలరావు, హనుమోలు విజయ్ కుమార్, ఏ.పూర్ణచంద్రరావు, జయబాబు, పి.దేవి, మురళి, ఉప్పు రాంబాబు, వేల్పూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు ఎంపికైన గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 10వ తరగతి విద్యార్థి

విశాలాంధ్ర-తాడేపల్లి : గుంటూరు జిల్లా జేకేసీ కాలేజీలో శనివారం జరిగిన 72వ గుంటూరు జిల్లా సీనియర్ బాలుర కబడ్డీ పోటీలో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం సూడియం స్కూల్ 10వ తరగతి చదువుతున్న ఎం.జితేంద్ర ఎంపికయ్యాడు. ఆ నెల 26న తేది నుంచి 28వ తేదీ వరకు కర్నూలు జిల్లాలో జరిగే కబడ్డీ పోటీలో పాల్గొంటారని గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవ. ఫాదర్ జె.ఆర్వోదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్మినిస్ట్రేటర్ రెవ. ఫాదర్ సుగంధన్, క్యాంపస్ ఇన్‌చార్జ్ రెవ ఫాదర్ సెబాస్టియన్, పీడీ కె.అజయ్ కుమార్, పీఈటీ డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంకిరెడ్డిపాలెం హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఏసుక్రీస్తు అందించిన సత్యం, సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని కళాశాల ఇంచార్జి రామచంద్రరావు ఉపదేశించారు. సోమవారం స్థానిక అంకిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు చంద్రమౌళి, శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ప్రేమ, శాంతి, త్యాగం, సామరస్యం, సమానత్వం, మానవత్వం లాంటి ఎన్నో ఏసుక్రీస్తు బోధనలు విస్తృతంగా వెలుగులోకి వచ్చాయని చెప్పారు. విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు సంజీవ రెడ్డి, రిటైర్డు అధ్యాపకుడు గంగాధర రెడ్డి మాట్లాడుతూ హిందూ మతం ఎలా ఉండాలో నేర్పితే.. క్రీస్తు మతం ఎలా ఉండకూడో నేర్పుతుందని అన్నారు. శాంతి సందేశాలు, ప్రార్థన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో షాలిని, అనుపమ, కమిటీ సభ్యులు పుల్లా రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ మున్నంగి అనిత, వైస్ చైర్మన్ చినబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర, దుగ్గిరాల: తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం ఉదయం కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈనెల 25న వాజ్ పేయి శత జయంతిని పురస్కరించుకొని అమరావతిలో వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని కూటమి నాయకులు భారీ ఎత్తున తరలి వచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల తెదేపా అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మండల బిజెపి అధ్యక్షులు అడపా వెంకటరావు, జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు,యార్డు డైరెక్టర్ కొంగర జోగేంద్ర ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టిన బ్రహ్మం,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్,మేగావత్తు శంకరనాయక్,కారుమూరి మోహన్రావు,రాజు తదితరులు పాల్గొన్నారు.

విక్రయ కేంద్రం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని ఈమని గ్రామంలో జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ బ్రాంచ్ నందు నూతనంగా ఎరువులు,విత్తనాలు, పురుగుమందులు విక్రయ కేంద్రాన్ని కూటమి నాయకులు సోమవారం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మండల ప్రజా ప్రతినిధులు హాజరై రిబ్బన్ కట్ చేసి,టెంకాయలను కొట్టి ప్రారంభించారు. తదుపరి అవసరమైన రైతులకు ఎరువులను విక్రయాలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి,టీటీడీ బోర్డు సభ్యులు తమ్మిశెట్టి జానకి దేవి,ఎంపీపీ షేక్ జబీన్,వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య,ఎంపిటిసి సభ్యురాలు గేరా నిర్మల,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తాళ్ల అశోక్ యాదవ్,మండల తెదేపా అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, బిజెపి మండల అధ్యక్షుడు అడపా వెంకట్రావు,గ్రామ అధ్యక్షులు కాబోతు దేవదాసు,పిఎసిఎస్ చైర్మన్ కొమ్మూరు బుల్లబ్బాయి, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్,బుస్సా నాగరాజు,ఎర్ల సాయికృష్ణ,పాటిబండ్ల కృష్ణ ప్రసాద్,గోగం బాబు,రుద్రపాటి వీరస్వామి,మన్నం అశోక్,నాలాది నాగేశ్వరరావు,విజయబాబు, విజయకుమార్,కేసంనేని వాసు బాబు,నెమలికంటి దేవదాస్,గేరా జనార్ధన్, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు,తాహసిల్దార్ ఐ. సునీత, మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయ్ బాబు, సుబ్బారావు,ప్రశాంత్,కూటమి నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాజ్ పేయి విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఈ నెల 25న రాజధాని అమరావతిలో జరుగు భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు జంధ్యాల వెంకటరామలింగేశ్వర శాస్త్రి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వరగాని గ్రామంలో ఆయన సోమవారం కార్యకర్తలతో సమావేశం అయ్యి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెలగా గంగాధర్, ఉపాధ్యక్షులు మదమంచి మధుసూదన్ రావు, నాయకులు వేజెండ్ల నరసింహారావు, చెన్నుపాటి ఆనందరావు, చెన్నుపాటి హరిబాబు, పోపూరి సుధీర్ బాబు, బొల్లేపల్లి బాజీబాబు తదితరులు పాల్గొన్నారు.

భావిభారత పౌరులను కాపాడుకుందాం

విశాలాంధ్ర-తాడేపల్లి : భావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడుకుందాం అనే నినాదంతో జిల్లా పరిషత్ హైస్కూల్ తాడేపల్లిలో యూటీఎఫ్ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతి రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవిస్తే భవిష్యత్తు అందకారమవుతుందని విద్యార్థులకు ఉపదేశించారు. చక్కని క్రమశిక్షణతో పాఠశాలకు వచ్చి విద్యార్థులు మంచి విషయాలు నేర్చుకొని, ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటేశ్వరరావు, సత్య శివ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టి.ఆంజనేయులు, నాగశేషులు, నాయకులు వైవీ ప్రసాద్, కె.రాంబాబు, బురాన్ గఫార్, ప్రేమ సుధారాణి, పరిమి హనుమంతరావు, రాధాకృష్ణ, జకీర్ హుస్సేన్, శంకర్, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై సి.హెచ్ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంకల్పం ప్రోగ్రాంలో భాగంగా ఆయన స్థానిక పీఏఎన్ కళాశాలలో సోమవారం విద్యార్థులతో సమావేశం నిర్వహించి మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్... ఎనిమిది మంది అరెస్ట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు నిర్వాహకులు, బెట్టింగ్‌లో పాల్గొన్న ఆరుగురు వ్యక్తులను పట్టాభిపురం పోలీసులు అరెస్ట్ చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.13.60 లక్షలు నగదు, 8 మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించి వివరాలను ఎస్పీ వెల్లడించారు. గుంటూరు నగరం, వికాస్ నగర్ 3వ లైన్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నదని టాస్క్ ఫోర్స్ బృందానికి రాబడిన విశ్వసనీయ సమాచారంతో వెస్ట్ డీఎస్పీ అరవింద్ పర్యవేక్షణలో పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు, ఆయన సిబ్బంది సహకారంతో ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో ఒక దాబా ఇంటిపై ఆకస్మిక దాడి చేయడం జరిగిందన్నారు. అక్కడ హాల్‌లో ఇద్దరు వ్యక్తులు టేబుల్ ఎదుట కూర్చొని ఉండగా, మరో ఆరుగురు వ్యక్తులు కుర్చీలపై కూర్చొని మొబైల్ ఫోన్లలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారని, టేబుల్‌పై రూ.500 నోట్ల కట్టలు ఉన్నట్లు గమనించి, వెంటనే సీఐ తన సిబ్బంది సహాయంతో గుంటూరు నగరానికి చెందిన తాతినేని శ్రీనివాసరావు, యర్రబోతుల విజయ భాస్కర రెడ్డి, షేక్ సలీం, తిరుమలసెట్టి నాగు, కోటపాటి వెంకట రెడ్డి, దొడ్డ శ్రీకాంత్, జిల్లెలముడి బ్రహ్మ తేజ, పల్లె సుధాకర్‌లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. దర్యాప్తులో

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

తాతినేని శ్రీనివాసరావు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో సుమారు 10 సంవత్సరాలుగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడని, యర్రబోతుల విజయ భాస్కర రెడ్డితో కలిసి బెట్టింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడని తేలిందన్నారు. వీరు ఇతరులను ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు చేసి, యాప్‌ల ద్వారా బాల్ టు బాల్ బెట్టింగ్ నిర్వహించేవారని చెప్పారు. అరెస్ట్ అయిన నిందితులను రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందని, అదేవిధంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొంటున్న వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఎస్పీ అభినందించి వారికి నగదు రికార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ డీఎస్పీ అరవింద్, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్తల మధ్య గురుజాల నగర పంచాయతీ సమావేశం

విశాలాంధ్ర- గురజాల : గురజాల నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఇంచార్జ్ చైర్మన్ షేక్ బడే జాని అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశంలో గురజాల నగర పంచాయతీలో కలిసి ఉన్న జంగామహేశ్వర గ్రామాన్ని విడగొట్టాలంటూ తీర్మానం ప్రవేశపెట్టారు. నగర పంచాయతీ పరిధిలో 20 కౌన్సిలర్ కాగా వైసిపి 16, టిడిపి 3, జనసేన 1 గెలుపొందారు. వైసీపీకు చెందిన కౌన్సిలర్ పోలు పవన్మయి వీరారెడ్డి చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు. కొద్దికాలంగా చైర్మన్ అనారోగ్యంతో సెలవా పెట్టడంతో ఇన్చార్జి చైర్మన్ గా బడే జానీ కొనసాగుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం అనంతరం నగర పంచాయతీ ముఖచిత్రం మారింది. తెలుగుదేశం పార్టీ అధినేతంలోకి తీసుకువచ్చారు. రాజకీయ మార్పుల నేపథ్యంలో వైసిపి వైస్ చైర్మన్ షేక్ బడే జాని తెలుగుదేశంకు అనుకూలంగా మారారు. ఈయన ఇన్ ఛార్జ్ చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి 18 మంది కౌన్సిలర్ హాజరు కాగా 11మంది కౌన్సిలర్లు అనుకూలం, 7గ్గురు కౌన్సిలర్లు వ్యతిరేకించారు. అనుకూలంలో 7 గురు వైసీపీ కౌన్సిలర్లు చేతులు ఎత్తి మద్దతు పలికారు. చివరకు జంగా మహేశ పురం గ్రామానికి లైన్ క్లియర్ అయింది. ఈ సమయంలో కార్యాలయం వద్ద టిడిపి, వైసీపీ శ్రేణులు గుమి కూడటంతో స్వల్ప ఉదిత్తత చోటు చేసుకుంది. చైర్ పర్సన్ పవన్మయి సెలవు కారణంగా ఓటింగ్ కు నిరాకరించారు దీంతో పోలు పవన్ పై నగర పంచాయతీ వద్ద బైఠాయించారు నిరసన తెలిపారు. నగర పంచాయతీ కో ఆప్షన్ మెంబర్లకు అనుమతి నిరాకరించారు.దీంతో వైసిపి కౌన్సిలర్లు కార్యాలయం వద్ద నిరసనకు దిగి కమిషనర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసుల తీరును వైసిపి కౌన్సిలర్లు మండిపడ్డారు . ఈ సమయంలో టీ డీ పీ, వైసిపి నాయకులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కూటమి ప్రభుత్వం వైసిపి కౌన్సిలర్లను మభ్యపెట్టి ప్రలోభాల పెట్టి భయభ్రాంతులకు గురి చేశారని వైసీపీ నేతలు ఆరోపించారు . దీనిపై కోర్టులో తేల్చుకుంటామని నిష్పక్షపాతంగా వ్యవహరించిన కమిషనర్ పై కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటామని వైసీపీ నేతలు అన్నారు. గురజాల నగర పంచాయతీలో ఉన్న జంగమహేశ్వర గ్రామం విడిపోవడంతో గ్రామానికి చెందిన కొందరు టిడిపి నేతలు టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

మర్రి సుబ్బారెడ్డి సస్పెన్షన్.. పలువురి రాజీనామా

విశాలాంధ్ర-రాజుపాలెం: మండలం గణపవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి క్రియాశీలక నాయకుడు మర్రి సుబ్బారెడ్డి గత ప్రభుత్వంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్గా పనిచేసిన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఆరోపణపై ఆయనను సస్పెన్షన్ చేశారు. రాజుపాలెం మండలం కో ఆప్షన్ సభ్యుని ఎంపికలో సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవ్ రెడ్డికి, సుబ్బారెడ్డికి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ అంశంలో వాగ్వివాదాలు జరగా కొన్ని అనూహ్య పరిణామాలతో గజ్జల ఫిర్యాదు మేరకు అధిష్టానం చర్యలు తీసుకుంది. సమన్వయకర్త ఏకపక్ష నిర్ణయాలతో.. నియోజకవర్గంలో అంతర్గతంగా కొనసాగుతున్న అనేక వర్గ విభేదాలు ఇప్పుడు బహిరంగంగా బయటపడడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కీలక పార్టీ, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నేతలు ఒకరి తర్వాత ఒకరు రాజీనామాలు చేయడం వైసీపీలో తీవ్ర కలకలం రేపుతోంది. సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవ్ రెడ్డి వ్యవహారం ఏకపక్షంగా ఉందని, కావాలనే అంబటి రాంబాబు వర్గం అనే ముద్ర వేసి, వారిని పూర్తిగా పక్కన పెట్టినట్లు వారు ఆరోపిస్తున్నారు. మరి కొంతమంది నేతలు బహిరంగంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంతృప్తి చివరికి రాజీనామా రూపం లో ఒక్కసారిగా బయట పడింది. పార్టీ నిర్ణయాల్లో తమను సంప్రదించడం లేదని, స్థానిక కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, కేవలం ఒక వర్గానికే ప్రాధాన్యత ఇస్తున్నారని అసంతృప్త నేతల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మండల, గ్రామస్థాయి నాయకులను పూర్తిగా విస్మరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ అంతర్గత విభేదాలకు పరాకాష్టగా వరుస రాజీనామాలు చోటుచేసుకున్నాయి. రాజుపాలెం మండలానికి చెందిన ఎంపీపీ తెలుకుట్ల రాజేశ్వరి, మండల పరిషత్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడంతో మండల స్థాయిలో పార్టీ బలం దెబ్బతినే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యుడు భద్రరెడ్డి, గణపవరం-1 ఎంపీటీసీ మంచు నందనం తదితరులు రాజీనామా చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మూకుమ్మడి రాజీనామాల అంశంపై సమాచారం సేకరించినందుకు పాత్రికేయులు సదర నేతలకు ఫోన్ చేయగా ఎవరు అందుబాటులోకి రావడం లేదు. వారు రాజీనామా లేఖలను బహిర్గతం చేయడమో, ప్రజల ముందుకు రావడంతోనే తప్ప పూర్తి సమాచారం తెలిసే అవకాశం లేదు.

శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరం, అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ప్రభుత్వ బాలుర ఉర్దూ పాఠశాలలో విద్యా శాఖ నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ముగింపు కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, సైన్స్ మీద ఆసక్తి పెరుగుటకు సైన్స్ ఫెయిర్ లు ఉపయోగపడతాయన్నారు. ఒక అంశం పట్ల స్పష్టమైన నిర్ధారణ అవసరమని అందుకు శాస్త్రీయ దృక్పథం తోడ్పడుతుందని చెప్పారు. ఉన్నత స్థాయికి వెళ్ళుటకు, పోటీ పరీక్షలలో విజయం సాధించుటకు, శాస్త్రవేత్తగా రాణించుటకు శాస్త్రీయ దృక్పథం అవసరాన్ని స్పష్టం చేశారు. శాస్త్రీయ దృక్పథం ఉన్నవారు నిజ జీవితంలో బాగా రాణిస్తారని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ ఇటువంటి అభిరుచి ఉన్నవారికి మంచి అవకాశం అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లక్ష్యాలు ఉండాలని వాటిని సాధించుటకు గట్టిగా కృషి చేయాలని కోరారు. జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా మాట్లాడుతూ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థి, ఉపాధ్యాయ వ్యక్తిగత మరియు బృందాల వారీగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నా పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక రైలుపేట, ఆర్టీసీ కాలనీ, వల్లూరివారితోట, పాత గుంటూరు కన్నా విద్యా సంస్థలలో శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ కాలనీలోని కన్నా పాఠశాలలో మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల గణిత పజిల్స్, ఆల్జీబ్రా, వేదిక్ మ్యాథమెటిక్స్, అబాకస్ తదితర అంశాలపై విద్యార్థిలే రూపొందించుకొని ప్రదర్శించిన మోడల్స్ తల్లి దండ్రులను విద్యార్థులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల అధినేత డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ ద్వారా విద్యార్థి అద్భుతమైన మేధస్సుతో రాణిస్తూ ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ వంటి సబ్జెక్టులలో పట్టు సాధిస్తాడని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ప్రిన్సిపాల్ తనుజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం తాడేపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పట్టణం డోలాస్ నగర్‌లోని 9వ వార్డు అధ్యక్షులు నేలపట్ల ఆనంద్, 10వ వార్డు ప్రభువు నగర్‌లోని తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల ఎలీషా, 2వ వార్డు రాజరాజేశ్వరి నగర్‌లోని పార్టీ సీనియర్ నాయకులు జెక్కిరెడ్డి కృష్ణారెడ్డి, నులకపేటలోని 13వ వార్డు అధ్యక్షులు షేక్ నజీర్, రాష్ట్ర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గోరే బాబు, నులకపేట ఇండస్ట్రియల్ కాలనీలోని పార్టీ నాయకులు జోజప్ప, 3వ వార్డు ఆర్‌సీఎం చర్చిలో పట్టణ కార్యవర్గ సభ్యులు ఇసుకపల్లి అనిల్, బడుగు కవిత, ఇసుకపల్లి కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాలసోమి రెడ్డి హాజరై మాట్లాడారు.

హామీ నెరవేర్చిన మంత్రి నారాయణ

వడ్డమానులో కొత్త బీటీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని వడ్డమాను గ్రామంలో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును రాష్ట్ర మంత్రి నారాయణ స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ నెల 10న గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరగా, హామీ ఇచ్చిన మంత్రి కేవలం వారం రోజుల్లోనే రోడ్డు పనులు పూర్తి చేయించారు. వేగంగా పనులు పూర్తి చేసినందుకు గ్రామస్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు ఆరంభ కార్యక్రమానికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధాని విస్తరణలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, రైల్వే లైన్ నిర్మాణాల కోసం భూసమీకరణ చేపడుతున్నామని తెలిపారు. భూములిచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందని హామీ ఇచ్చారు. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు వేగవంతం చేస్తున్నామని, దాదాపు రూ.900 కోట్లతో పనులు చేపట్టేందుకు డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించి, జూన్ నెలాఖరుకల్లా అన్ని గ్రామాల్లో రోడ్లు, వీధిదీపాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువల పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. వైసీపీ నేతలు అధికారంలోకి వస్తామంటూ మతిభ్రమించి మాట్లాడుతున్నారని మంత్రి నారాయణ విమర్శించారు. ప్రజలు ఇప్పటికే వైసీపీని తిరస్కరించారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి ప్రస్తుతం ఉన్న 11 సీట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లకు శ్రద్ధ చూపాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థకు బకయిబ్ ఉన్న పన్నువసూళ్లకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మొండి బకాయిదారుల ఇళ్లు, కమర్షియల్ సంస్థలకు ట్యాప్, డ్రైనేజి కనెక్షన్ లు తొలగించాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అధికారులకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత వార్డ్ సచివాలయాల వారీగా ఉన్న అసెస్మెంట్లు, బకాయిలు, రోజువారీ వసూళ్లు చేయాల్సిన లక్ష్యంపై సమీక్షించి, పన్ను వసూళ్లలో పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, మాట్లాడుతూ, రోజువారీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా చేయాల్సిన పన్ను వసూళ్లలో జీరో శాతంతో ఉన్న అడ్మిన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. అలాగే విభాగాదిపతులకు పన్ను వసూళ్ల పర్యవేక్షణ విధులు కేటాయించాలన్నారు. ఇప్పటికే రెండో అర్ధ సంవత్సరం వచ్చినప్పటికీ ఆస్తి, ఖాళీ స్థల, త్రాగునీటి, మీటర్ల చార్జీలు వసూళ్లలో అలసత్వం వీడకుంటే ఎలా అని ప్రశ్నించారు. పన్ను వసూళ్ల రోజువారీ నివేదిక ప్రతి రోజు సాయంత్రం తమకి అందించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు రవికిరణ్ రెడ్డి, మదన్ గోపాల్, రెహ్మాన్, సాదిక్ భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉరకలెత్తిన ఉత్సాహం.. వివా-వీవీఐటీయూ యువజనోత్సవం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని నంబూరులో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి యువజనోత్సవం వివా-వీవీఐటీయూ 2025-26 వేడుకలు ఘనంగా ముగిసాయి. రెండవరోజు యువజనోత్సవంలో భాగంగా నిర్వహించిన సాంకేతిక, సాంస్కృతిక క్రీడలు యువతను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతలతో ప్రాంగణం మారుమ్రోగింది. ఆటపాటలతో విద్యార్థులు ఉర్రూతలూగించారు. విద్యార్థులలో అపరిమిత సామర్థ్యాలను ప్రోత్సహిస్తూ, వారిలోని అంతర్గతశక్తిని వారే గ్రహించే విధంగా ఈ వేడుకలు సాగాయి. 20,000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలలో సాహితీ ప్రహేళిక, ఆధునిక అష్టావధానం, జానపద శాస్త్రీయ నృత్యం సంగీతం వంటి సాంస్కృతిక అంశాలతో పాటుగా ది థ్రోన్ ఛాలెంజ్, సైబర్ క్లాష్, బ్రెయిన్ బజ్, కాంపోనెంట్స్ క్లాష్, ఎలక్ట్రోబిడ్జ్, వైర్ వార్స్, క్యాడ్ బిల్డర్స్ వంటి సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించారు. బాస్కెట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఖోఖో క్రీడలు ఉత్కంఠతో సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగింపు వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ వేడుకలో ఛాంపియన్ చిత్రబృందం హీరో రోషన్, హీరోయిన్ అనస్వరారాజన్ బృందం, వానర చిత్రబృందం హీరో అవినాష్ తిరువీధుల, హీరోయిన్ సిమ్రాన్ చౌదరి సందడి చేశారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ యువజన ఉత్సవాల నిర్వహణ వెనుక గొప్ప ఉద్దేశం ఉంటుందని, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాల పెంపుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని ఆరోగ్యం, భావోద్వేగాల సమతుల్యత, మంచి ఆలోచన విజయాన్ని అందిస్తుందని తెలిపారు. ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటూ సెల్ఫ్ లర్నింగ్ కెపాసిటీ పెంచుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలు సాధించవచ్చని చెప్పారు. వీవీఐటీ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఈ యువజనోత్సవంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారని, మంచి అనుభూతులతో సంతోషంగా గడిపారని తెలిపారు. వీవీఐటీ విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ మాట్లాడుతూ విద్యార్థులు విజయవంతంగా ఈ యువజనోత్సవాన్ని నిర్వహించారని, వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుదలకు ఈ కార్యక్రమం దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లిఖార్జున రెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.